



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 03, ఫిబ్రవరి 2026


# “పదేళ్లు పత్తాలేరు..
# ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?”

- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?
- మిమ్మల్ని ముంచింది ‘కారు’ సర్కారు.. గట్టెక్కించేది ‘హస్తం’ ప్రభుత్వమే!
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!



2 లో..

**ఖమ్మం, ఫిబ్రవరి 2 ( సూర్య బ్యూరో ):** ఏదులాపురం మున్సిపాలిటీ : “పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?” అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు

-సమస్యలతో వచ్చే బాధితులకు న్యాయం చేయాలి
-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
-పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మికగా సందర్శన



2 లో..

## లక్షలు వెచ్చించి... లక్షణంగా మరిచారు!

- నిర్మించారు... నిర్లక్ష్యంగా వదిలేశారు
- నిరుపయోగంగా మారిన కుర్నవల్లిలో వాటర్ ట్యాంక్
- ఐదేండ్లు దాటిన ఐదు లీటర్లు కూడా ఎక్కించని అధికారులు
- జీతాల కోసమే జాబులా అని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు



14 లో..

## ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వెంటనే చేపట్టాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



2 లో..

కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్న..

- మైనారిటీలకు మొండి చేయి.
- రాష్ట్ర మైనార్టీ నాయకులు డా.నయీమ్ ఖురేషి.

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**– కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన రూ 53.47 లక్షల కోట్ల బడ్జెట్లో తెలంగాణ తో పాటు దేశంలోని మైనార్టీలకు మొండి చేయి చూపించిందని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్ర మోడీ వచ్చాక మైనార్టీలపై ప్రత్యక్షంగా వివక్ష సాధింపు ధరణి స్పష్టంగా అమలు చేస్తున్నట్లు ఆరోపించారు.



2 లో..

# “పదేళ్లు పత్తాలేరు..



**ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా?”**

సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

**గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు?**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. “నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?” అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

**ముంపు కష్టాలకు ‘రిటైనింగ్’ చెక్!**

“మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా” అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

## ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు వెంటనే చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, సూర్య(మేజర్‌న్యూస్)– ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, సత్తుపల్లి తహసీల్దార్ నకు విచారణ చేసి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్న..



రాష్ట్రం నుండి కేంద్రానికి వెళ్లే కోట్ల రూపాయల పన్నులు వెళ్తున్నప్పటికీ తిరిగి నిధులు కేటాయించడంలో కేంద్రం మరోసారి తెలంగాణ పట్ల వివక్ష చూప్పిందని ఆయన పేర్కొన్నారు. విభజన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసే ఎత్తకపోవడం కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధిలేని నిదర్శనమని అన్నారు. వ్యవసాయ రంగంతో పాటు రైల్వే లైన్లు కోచ్ ఫ్యాక్టరీ విమానాశ్రయాల అభివృద్ధి భారత్ ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్ నిరుద్యోగం రూపుమాపేందుకు ఉద్యోగ ఉపాధి మార్గాలు జాతీయ రహదారులకు బడ్జెట్లో ఏమాత్రం కేటాయింపులు లేకపోవడం, మధ్యతరగతి వ్యక్తిగత ఆదాయత పన్ను లో ఎటువంటి వేసులుబాటు ఇవ్వకపోవడం,నిరుద్యోగం పెరుగుదల పెట్రోల్ డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకురాకపోవడం వల్ల నిత్యావసర ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండ పోతున్నాయని దేశంలో నిరుద్యోగం పెరుగుతుంటే యువతకు ఉపాధి కల్పించే నిర్దిష్ట ప్రణాళిక బడ్జెట్లో పొందు పరచలేదని ఇది పూర్తిగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని నయీమ్ ఖురేషి అభివర్ణించారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు



పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్)– జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు ˇరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్దతిలో అమర్చుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై శ్రీనివాస్, టీజీఎస్పీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రధాని మోడీ లక్ష్యం

**–ఉజ్వల యోజన పథకంలో ఉచిత గ్యాస్ స్టవ్,సిలిండర్ అందజేత**

**–దేశ ప్రజల సంక్షేమమే బిజెపి ప్రధాన అజెండా**

**–భూక్యా రమేష్**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద మంజూరైన ఉచిత గ్యాస్ స్టవ్,సిలిండర్లను లబ్ధిదారులకు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు భూక్యా రమేష్ సోమవారం అందచేసారు. మండల పరిధిలో ఉన్న కాకర్ల, సూరారం, గురువాగు తండా, వెంగన్నపాలెం, అన్నారుపాడు, సాయిరాం తండా గ్రామాలకు చెందిన మహిళలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్, సిలిండర్లను రమేష్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ మహిళా సాధికారత కొరకు,వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం, కట్టెల పొయ్యి నుంచి మహిళలను విముక్తి చేయడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉజ్వల యోజన పథకాన్నీ ప్రారంభించారని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. దేశ ప్రజల సంక్షేమమే బిజెపి ప్రధాన అజెండాగా పనిచేస్తుందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరుపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి రామారావు,ఉపాధ్యక్షుడు బాలకిషన్,యువ మోర్చా అధ్యక్షుడు రాంబాబు,గిరిజన మోర్చా అధ్యక్షుడు రవి,కార్యదర్శి బాబూలాల్,సోషల్ మీడియా కన్వీనర్ చరణ్ పాల్గొన్నారు.

# స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి, వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ. 25,వేలు పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్, కౌజు పిల్లలు, ఫీడ్, అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని , జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మైలారం గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం, పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి, సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ, సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశుపోషణ, పక్షుల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు, బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య,సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తాటి చిన్న ముత్యాలరావు కుటుంబాన్ని ఓదార్చిన వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు..




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని ఎర్రగుంపు గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన తాటి చిన్న ముత్యాలరావు దశ దిన కార్యక్రమం సోమవారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావులు పాల్గొని మృతుడు చిత్రపటానికి ఘనంగా భాష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పైడి.. ధారా...లతో పాటు టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, తాటి పోతురాజు, తదితరులు ఉన్నారు.

## మల్లూరు వాసు దశదిన కర్మలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) - సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ బంగారు షాప్ యజమాని మల్లూరు వాసు ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందగా సోమవారం మృతుడి నివాసం వద్ద దశ దిన కార్యక్రమం కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని మృతుడి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, బీఆర్‌యస్ నాయకులు దొడ్డాకుల రాజేశ్వరరావు, కొసంపూడి శ్రీనివాసరావు, భద్రయ్య,దొడ్డా నాగేశ్వరరావు లు ఉన్నారు.



## శివాలయంలో అన్నప్రసాద వితరణ..

అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)-మండల కేంద్రంలోని ప్రముఖ శైవా క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస రుద్రాభిషేకాలు, నాగ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణను ఎమ్మెస్సార్ యూత్ సభ్యులు గునగంటి శ్యామ్, రాజేశ్వరి దంపతుల కుమార్తె రెండో జన్మదినాన్ని పుష్కరించుకొని ఏర్పాటు చేశారు. చిన్నారిని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి ,తహశీల్దార్ గంటా ప్రతాప్, సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఆలయం తరఫున అన్నదాన వితరణ దంపతులకు శాలువా కప్పి స్వామివారి ఫోటో జ్ఞాపకను అదజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు పర్యవేక్షణలో ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్న ప్రసాద వితరణ చేసే భక్తులు 9959108107 ను సంప్రదించి ముందుగా పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పాల్వంచ డివిజన్ నుండి 7 మంది ఉపసంహరణ.





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పాల్వంచ డివిజన్లో నామినేషన్ల వేసిన అభ్యర్థులు ఏడు మంది నేడు ఉపసంహరించుకున్నారు. ఒకటో డివిజన్ ఇండిపెండెంట్ అభ్యర్థి బి ఉష, ఐదవ డివిజన్ నుండి ఎనిమిదవ డివిజన్ నుండి డి నిర్మల, టిఆర్ఎస్ పార్టీ 31వ డివిజన్ నుండి కే జయ భవాని, 37వ డివిజన్ నుండి ఐ వెంకటలక్ష్మి, 42వ డివిజన్ నుండి కే రమ్య, 47 వ డివిజన్ నుండి బి వెంకటరత్నం లు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నేడు ఉపసంహరణకు చివరి రోజైన 3 తేదీ భారీ మొత్తంలో నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉంది. ఈరోజే ఆయా పార్టీల అభ్యర్థులకు చెందిన బి ఫారం లు పార్టీలు అందజేస్తాయి. మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ల గడువు పూర్తయ్యాక మిగిలిన అభ్యర్థులకు పార్టీ గుర్తులు, లేనివారిని ఇండిపెండెంట్గా ప్రకటిస్తూ అధికారులు వారికి ప్రత్యేకమైన గుర్తులు కేటాయించడం జరుగుతుంది. 27 సంవత్సరాల తర్వాత పాల్వంచ మున్సిపాలిటీకి కార్పొరేషన్ కావడంతో ఎన్నికలు జరుగుతున్నాయి. పట్టణ ప్రజలంతా ఎంతో ఇష్టంగా ఎన్నికల్లో పాల్గొంటూ ప్రచారాన్ని సాగించేటందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్,సిపిఐ పార్టీల మధ్య పొత్తు కుదిరిన యెడల వాయా పార్టీల అభ్యర్థులను ఉసంహరించేందుకు పార్టీల నాయకులు చాలా కృషి చేయాల్సి ఉంటుంది. టిఆర్ఎస్ పార్టీ కూడా నామినేషన్లను భారీగానే వేసింది. పాల్వంచలో మొత్తం 27 డివిజన్లు ఉండగా భారీ మొత్తంలో కార్పొరేటర్లకు నామినేషన్లు దాఖలు చేశారు. కొంతమంది ఇప్పటికే ప్రచారం ప్రారంభించి పార్టీల పేరుతో కాన్వాసింగ్ చేస్తున్నారు. అభ్యర్థులు ఓటర్ల జాబితాను తీసుకొని ప్రత్యేకంగా గుర్తించి వారిని ప్రసన్నం చేసుకొని ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఈరోజు సాయంత్రానికల్లా అభ్యర్థులు,వారి ఎన్నికల చిహ్నాలతో ప్రచారానికి సిద్ధమవుతారు. ఏది ఏమైనా పాల్వంచ పట్టణంలో జరిగే ఎన్నికల్లో పాల్గొనేందుకు పట్టణ ప్రజలు ఆత్రుతగా ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకున్న బజరంగ్దళ్

ములకలపల్లి,సూర్య (మేజర్‌న్యూస్)- మండలపరిధిలోని పొగళ్ళపల్లి గ్రామం వద్ద 14 ఆవులను(గోసంతతి) బజరంగ్దళ్ కార్యకర్తలు పట్టుకుని పోలీసు వారికి సమాచారం అందజేశారు. దింతో పోలీసు వారు విచారించగా ఆంధ్రప్రదేశ్ నుండి గోదావరి నది దాటించి తిరువూరుకి అక్రమంగా తరలిస్తున్నారని తెలియడంతో కేసు నమోదు చేసి పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ జిల్లా గోరక్షా ప్రముఖ్ బొమ్మగాని దేవేందర్, పొన్నూరు భానుతేజ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 03, ఫిబ్రవరి 2026

# మున్సిపల్ ఎన్నికల వేళ అశ్వారావుపేటలో రాజకీయ సెగ

-అశ్వారావుపేట ం
అభివృద్ధికి కేసీఆరే వెన్నుదన్ను
-అభివృద్ధి మంత్రం పఠిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా
-సమిష్టి కృషితోనే అశ్వారావుపేట అభివృద్ధి సాధ్యం
- మున్సిపల్ కోఆర్డినేటర్ ఉప్పల వెంకటరమణ పిలుపు
-అభ్యర్థుల గెలుపు కోసం శ్రేణులు నడుం బిగించాలి
- ఎన్నికల సమన్వయకర్త ఉప్పల వెంకటరమణ దిశానిర్దేశం
ఫోటోరైటప్ 23 కెజిపి 08



అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపల్ ఎన్నికల వేళ పట్టణంలో రాజకీయం వేడెక్కింది. సోమవారం కాసాని చంద్రమోహన్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మున్సిపల్ కోఆర్డినేటర్ ఉప్పల వెంకటరమణ పాల్గొని, తమ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ విపక్షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు.

**-ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా అశ్వారావుపేట**

మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉన్న అశ్వారావుపేటను ఒక మోడల్ మున్సిపాలిటీగా మార్చడమే లక్ష్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని తెలిపారు. హైదరాబాద్‌కు సుమారు 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిస్తూ మున్సిపాలిటీగా మార్చామని, పట్టణ సుందరీకరణలో భాగంగా రూ. 24 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులను పూర్తి చేసి అశ్వారావుపేటకు కొత్త శోభను తెచ్చామని గుర్తు చేశారు.

**-వైద్యం, విద్య మరియు న్యాయ సేవలు ప్రజల ముంగిటకే**

ఈ ప్రాంత ప్రజలు వైద్యం కోసం పొరుగు జిల్లాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా 100 పడకల ఆసుపత్రిని మరియు కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని మెచ్చా తెలిపారు. గర్భిణీ స్త్రీలు అత్యవసర పరిస్థితుల్లో కొత్తగూడెం, ఖమ్మం వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగిపోయాయని పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల కోసం ప్రభుత్వ డిగ్రీ కాలేజీని, దమ్మపేట మరియు అశ్వారావుపేట ప్రజల కోసం స్థానికంగానే కోర్టును మంజూరు చేయించి సేవలు ప్రారంభించామని వివరించారు.

**-అభ్యర్థుల గెలుపు కోసం ఐక్య కార్యాచరణ**

మున్సిపల్ కోఆర్డినేటర్ ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కాసాని పద్మక్క ని ప్రకటించామని, ఆమెతో పాటు 22 వార్డుల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాత్రుని కట్రం స్వామి దొర, నార్లపాటి శ్రీను మరియు ఇతర నేతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేసి అశ్వారావుపేటలో గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు– మున్సిపల్ అధికారుల**

పట్టణ అభివృద్ధికి మరియు ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ యంత్రాంగం తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, క్రమశిక్షణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. మున్సిపల్ నిబంధనలను ఎవరైనా బేఖాతరు చేసినా లేదా పనులకు ఆటంకం కలిగించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికే పలుమార్లు సూచనలు చేసినప్పటికీ మార్పు రాని పక్షంలో జరిమానాలతో పాటు తదుపరి కఠిన నిర్ణయాలు అమలు చేస్తామని వారు పేర్కొన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా,సుందరంగా ఉంచుకోవడంలో ప్రజలు, వ్యాపారస్తులు బాధ్యతగా వ్యవహరించి అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. నిబంధనల ఉల్లంఘనలపై నిరంతరం నిఘా ఉంటుందని, అధికారులు సూచించిన మార్గదర్శకాలను పాటించని పక్షంలో చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని మున్సిపల్ కోఆర్డినేటర్ వెంకటరమణ ఈ సందర్భంగా గట్టిగా హెచ్చరించారు.

-సంక్షేమ పథకాలే మా శ్రీరామరక్ష

ప్రజలు అడగకుండానే రైతుబంధు, కల్యాణ లక్ష్మి వంటి పథకాలను ప్రతి ఇంటికి చేర్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని, ఈ అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఎన్నికలు అత్యంత శాంతియుత వాతావరణంలో జరగాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు సీతారామస్వామి, రామారావు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల బి ఫామ్ ఖరారు

- బిఆర్ఎస్ లోకి మడత ఎంట్రీ...?
-కాంగ్రెస్ లో చైర్మన్ పీఠం కోసం పలువురి ఆరాటం
- బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల తో ఐక్య కూటమి ఏర్పాటు






**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)** –ఈనెల 11న జరగనున్న ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 24 వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు నేడు ప్రకటించనున్నారు. కాంగ్రెస్ తో కలిసి పోటీ చేసేందుకు సిపిఐ, సిపిఎం పార్టీలు ప్రయత్నించగా సీట్ల సర్దుబాటు కుదరకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ నీ ఆశ్రయించారు. అయితే సిపిఐ ఐదు వార్డులను ఇవ్వాలని కోరగా రెండు వార్డులను ఇచ్చేందుకు బిఆర్ఎస్ అంగీకారం తెలిపినట్టు తెలిసింది. అయితే ఆ రెండు వార్డుల్లో ఒకటి సిపిఐ కి అనుకూలంగా ఉండగా మరొక స్థానం లో టిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో సందిగ్ధంలో పడింది. కాగా సిపిఎం పార్టీ రెండు వార్డులను ఇవ్వాలని డిమాండ్ పెట్టగా సోమవారం సాయంత్రం వరకు చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. టిఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జిగా వచ్చిన ఆర్జెసి కృష్ణ, మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ, హర్సింగ్ నాయక్ ల సమక్షంలో అభ్యర్థుల ఎంపిక రసవత్తరంగా తయారైంది. గత ఎన్నో ఏళ్ల నుండి టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని తహతహలాడుతున్న కొందరు కార్యకర్తలకు చుక్కెదురు కావడంతో తర్జనభజన పడుతున్నారు. తాజా మాజీ సిట్టింగ్ కౌన్సిలర్లకు కొందరికి ఈసారి టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవుచునని తెలుస్తుంది. అయితే ఆర్థిక బలంతో పాటు ప్రజల్లో సత్తా కలిగిన అభ్యర్థిని ఎంచుకోవాలని పార్టీ వర్గాలు భావిస్తున్నప్పటికీ ఆర్థిక స్తోమత లేని కొందరు వెనక్కు తగ్గాల్సి వస్తుంది.

-మడత ఎంట్రీతో ఊపందుకోనున్న బిఆర్ఎస్

గత వారం రోజులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ దంపతుల ప్రయాణమేటో అర్థం కాని పరిస్థితిలో కార్యకర్తలు కొట్టుమిట్టాడుతుండగా తాజాగా టిఆర్ఎస్ పార్టీలోకే వెళ్లాలని నిర్ణయించుకోవడంతో కార్యకర్తల్లో కొత్త ఊపు మొదలైంది. పట్టణంలోని 24 వార్డుల్లో చరిష్మాగల నాయకునిగా ఎదిగిన మడత వెంకట్ గౌడ్ ఈ ఎన్నికల్లో కూడా తన సత్తా నిరూపించుకొని చైర్మన్ పీఠాన్ని అదిరోహిస్తాడన్న వార్తలు వినిపిస్తున్నాయి. ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని సమస్యల పట్ల మంచి అవగాహన కలిగిన వ్యక్తిగా పేరున్న వెంకట్ గౌడ్ బిఆర్ఎస్‌లోకి రావడం శుభ పరిణామామని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.



# నవ భారత నిర్మాణానికి నాంది పలికిన కేంద్రా బడ్జెట్

**– బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచందర్ నాయక్**



ఇల్లందు ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)– దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలసీతారామన్ పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశతయారి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం నవభారత నిర్మాణానికి నాందని భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రామచందర్ నాయక్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని పాలించిన పాలకుల నిర్లక్ష్య పాలన ములంగా వారి కుటుంబాలు ఆర్థిక స్వాలంభం సాధించాయి తప్పా దేశం మాత్రం ప్రపంచ దేశాముందు మొకరిల్లే విదంగా చేసిన ఘనత గత పాలకుల ఘనతఅని,అందుకునే దేశంలో ప్రధాన మోడీ నాయకత్వంలోనే ఎన్ డి ఏ ప్రభుత్వం దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడం కోసం విశేష కృషి చేస్తున్న విధానాలను ప్రజల,మేధావులు గమనిస్తున్నార నీ అన్నారు. అమెరికా వంటి ధనిక దేశం దిగుమతుల మీదా సుంఖాలు పెంచి బెదిరించి లొంగ దూసుకుందమనే పన్నాగం గత పాలకులు ఇచ్చిన ఆలుసే నని, నేడు కేంద్రాప్రభుత్వం మేకిన్ ఇండియా విధానం తో దేశ తయారీ రంగంలో దూసుకో పోతుంటే కొన్ని దేశాలకు, దేశం లోని కొందరికి గిట్టుటలేదు కానీ ప్రజలకు బిజెపి పాలన నచ్చింది కాబట్టి పవరుస విజయాలను కట్టబెడుతూ మోదికి అండదండగా నిలబడుతున్నారనీ,ఎవ్వరు ఎన్నిపన్నా గలు పన్నినా,ఎన్ని కుట్రలు చేసిన ప్రజల అండదండల తో ఇటువంటి ప్రజాఆమోదం బడ్జెట్లు తీసుకువచ్చి నూతన భారత్ ను నిర్మించడం ఖాయమని ఆయన అన్నారు.

# పేదలకు ఉచిత వైద్యమే మా లక్ష్యం

**-వైద్య సేవలను వినియోగించుకోవాలని గురిజాల వినతి**



మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)–పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు గురిజాల గోపి అన్నారు. మాజీ కేంద్ర మంత్రి,రాజ్యసభ సభ్యులు గారపాటి రేణుక చౌదరి ఆశీస్సులతో,స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సారధ్యంలో మణుగూరులో ప్రసిద్ధి చెందిన ప్రగతి హాస్పిటల్ వైద్యులు ఎండి మోహిద్దీన్ ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని నిరుపేద ప్రజలకు ప్రతీ సోమవారం మెరుగైన ఉచిత వైద్యం అందించే లక్ష్యంగా గురిజాల గోపి శ్రీకారం చుట్టారు. తొలిరోజు వైద్య సేవలను గురిజాల ప్రారంభించారు.ఈ వైద్య సేవలకు సేవా దృక్పథంతో పెనుగంచిపోలు తిరుపతమ్మ తల్లి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నూతల పాటి చెన్న కేశవలు, రాణి దంపతులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మణుగూరు మండలంలోని నిరు పేదలు వైద్య సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.అదే విధంగా ఎంపి బలరాం నాయక్, త్వరలో ఉచిత వైద్య శిబిరానికి ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు సహాయ సహకారాలు అందిస్తారని గోపి తెలిపారు. అలాగే జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు తన వంతు కృషి చేస్తారన్నారు.వైద్య శిబిరంలో 150 మంది వైద్య సేవలు వినియోగించుకున్నారన్నారు. రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళా సీనియర్ నాయకురాళ్లు ఎం డి షబానా,కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక,డేరంగుల సుజాత,కన్నాపురం శైలజ,బాడిష పార్వతి, సౌజన్య డాకూరి, ఎండి షరీఫ్,మాధవరెడ్డి, చారి,యువజన నాయకులు గురిజాల సందీప్ , గురిజాల సాయి కుమార్, కిషన్ నాయక్, రామకృష్ణ, హేమంత్ నాయక్,హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి దేవజ్యోతి విస్తృత ఎన్నికల ప్రచారం..



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన విద్యావంతురాలు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దేవజ్యోతి సోమవారం వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు, అవసరా లను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుం బానికి చేరుతున్నాయని వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యారంగంలో అనుభవం కలిగిన ఒక ప్రిన్సి పల్ గా విద్యార్థులకు సేవలందించి రిటైర్డ్ అయిన తాను ఇప్పుడు ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఆమె ఓటర్లను కోరారు. హస్తం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు మాట్లాడుతూ దేవజ్యోతి వంటి విద్యావంతులు రాజకీయాల్లోకి రావడం ప్రజాపాలనకు ఎంతో అవసరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర ౕమాలను ప్రజలకు వివరించారు. ప్రజల మద్దతు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి ఉందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా జైలును సందర్శించిన మాజీ మంత్రి పువ్వాడ..

**-నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును పరామర్శించిన పువ్వాడ..**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా జైలును సందర్శిం చారు.నిన్న జరిగిన కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిన సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో అరెస్ట్ అయిన నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును కలిసి ధైర్యం చెప్పారు.తొందరలో బెయిల్ తీసు కొని విడుదల చేయిస్తానని తెలిపా రు .కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి,కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ,యూత్ అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్, నర్సింహారావు,మేదరమెట్ల రాము, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ సైన్స్ సీ-గ్రేడ్ మెటీరియల్ పంపిణీ



**పెనుబల్లి సూర్య మేజర్ నెస్...**
పెనుబల్లి మండల పరిధిలోని ఉన్నత పాఠశా లల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ సీ-గ్రేడ్ ఎన్రిచ్‌మెంట్ మెట ీరియల్‌ను పంపిణీ చేశారు. పరీ క్షల్లో వెనుకబడిన సీ-గ్రేడ్ విద్యా ర్థులను ప్రోత్సహించి, వారి లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని సిలబస్‌కు అనుగుణంగా సులభమైన ప్రశ్నలు, వివరణలతో ఎస్ డి సమద్ రూపొందించిన మెటీరియల్ని పుస్తక రూపంలో ప్రతి పాఠశాల విద్యార్థికి పంపిణీ చేశారు. మార్గనిర్దేశనం చేసిన సమద్ సర్ (సీనియర్ ఫ్యాకల్టీ ఫిజికల్ సైన్స్) సహకారంతో, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా ఎన్రిచ్‌మెంట్ కంటెంట్‌ను మెటీరియల్ రూపొందించినట్లు తెలిపారు. ఈ విధానంతో విద్యార్థుల ఫలితాల్లో గణనీయమైన మార్పు తీసు కువస్తాయని అధ్యాపకులు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా సమద్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర ౕమంలో ఎంఈఓ కావేటి మోహన్రావు,ప్రధానోపాధ్యాయులు పి. రమేష్, ఎస్. సత్యనారాయణ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మార్ల రమణ!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
జిల్లా పరిషత్ ఉన్నత కామేపల్లి లో జీవ శాస్త్ర ఉపాధ్యాయు రాలుగా పని చేస్తూ జనవరి నెలలో పదవీ విరమణ పొందా రు.పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు శైల అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెకు జరిగిన అభినందన కార్యక్రమంలో మండల విద్యాశాఖాఖాకారి జి వెంకట్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు యం నరసింహారావు, మాటా డుతూ 37 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో అనేక మంది విద్యా ర్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన వారి సేవలు మరువలేనివని అన్నారు.వారిని ఆదర్శంగా తీసుకుని నేటి ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు రమణ గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు,యల్ బాలాజి,యన్ శ్రీనివాసరావు ,జే వెంకటేశ్వర్లు,రాములు,వెంకన్న లింగానాయక్.టీ శేషయ్య ,బాలాజీ ,విజయ శ్రీ, తది తరులు పాల్గొన్నారు

## 12 వార్డులో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి ఎన్నికల ప్రచారం

**-కారు గుర్తుకే ఓటెయ్యండి ప్రజలకు విజ్ఞప్తి**





**వైరా సూర్య ఆర్సి :--**
వైరా 12 వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న మాదినేని సునీత విజయాన్ని కాంక్షిస్తూ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి బానోతు చంద్రావతి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. వైరా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు అడగటానికి వస్తారని వారి ఎత్తులు చిత్తులను ప్రజలు గమనించి ఆలోచించి మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిందిగా ఆమె కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో రంగా వాసవి మిట్టపల్లి కిరణ్ కుమార్ కొల్లా రాంబాబు మాదినేని సత్యనారాయణ మాదినేని దుర్గాప్రసాద్ రంగ సత్యనారాయణ కట్ల నాగేశ్వరరావు మిట్టపల్లి నరసింహారావు నాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నతవిద్యకు ఆర్థిక సమస్య అడ్డుకారాదనే ఆశయంతో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చార్టెడ్ అకౌంటెంట్ (సి. ఎ) చదువుతున్న విద్యార్థినికి అండగానిలిచింది .ఖమ్మం ముస్తఫానగర్ కు చెందిన తీర్థాల స్పందన ప్రతిభతో పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేసి సి ఏ చేయాలనే తన లక్ష్యం తో చేరిన ప్పటికి కుటుంబం ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నది.తమ కుమార్తె ఉన్నతవిద్యకు చేయూత అందించాలని కుటుంబ సభ్యులు ట్రస్ట్ సభ్యులను సంప్రదించగా చేయూత చేస్తామని హామీ ఇచ్చారు.తీర్థాల స్పందన కుటుంబ సభ్యులకు ఇచ్చిన హామీమేరకు, ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, మురళీకృష్ణ దంపతుల ఆర్థిక సౌజన్యంతో ఇరవైవేల రూపాయలు చెక్కును ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య విద్యార్థినికి అందించారు.కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు మహంకాళిస్వరాజ్యలక్ష్మి, పరిశలక్ష్మరాజ్యం, గొండేలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాలబోయిన వెంకటేశ్వర్లు పరామర్శించిన పలువురు ప్రముఖులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లుని పరామర్శించిన ప్రముఖ వెలా సిటీ జూనియర్ కాలేజి ప్రిన్సి పల్ మరియు డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్నర్ ఈరోజు ఉదయం 58వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ కు గురై కాలు ఫ్యాక్చర్ అయిందని తెలుసుకొని వారి స్వగృహంలో పరామ ర్శించిన ప్రముఖ వేలాసిటీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శెట్టి లక్ష్మణ్ రావు , డెవలపర్స్ మేనేజింగ్ పార్ట్నర్ ఊడుగు రమేష్ గౌడ , తెలంగాణ గౌడ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కం లింగయ్య గౌడ్. పరామర్శించిన వారిలో 4వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మడికంటి కృష్ణ, యం. పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## ఎం. పురుషోత్తం జ్ఞాపకార్థం ఉచిత నేత్ర వైద్య శిబిరం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలం విఎం బంజర గ్రామంలో సోమ వారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. స్నేహ స్ఫూర్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో మేకతొట్టి పురుషోత్తం జ్ఞాప కార్థం కల్లూరు రోడ్డులోని ఈఎస్ఐ చర్చి వద్ద కంటి వైద్య నిపుణులు నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించారు. 200 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కళ్ళజోళ్ళు ఉచితంగా అందించారు. కంటి చర్చ చికిత్సకు అవసరమైన వారిని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహస్ఫూర్తి ట్రస్ట్ సభ్యులు వేముల రవికుమార్, మేకతొట్టి సుధాకర్, మేకతొట్టి కాంతయ్య, మేకతొట్టి సుశీల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ - XIIలో 105 మంది చిన్నారులకు విముక్తి

## -: పోలీస్ కమిషనర్



ఖమ్మం (సూర్య బ్యూరో):
బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ -12 ద్వారా 105 మంది చిన్నారులకు విముక్తి కల్పించామని, 29 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. 2026 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించిన పన్నెండోవ 'ఆపరేషన్ స్మైల్' కార్యక్రమంలో నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, ఏసీపీ సాంబరాజు, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణ లో పోలీసు, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, కార్మిక, విద్య, ఆరోగ్య శాఖలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చీ+గా అధికారులు పాల్గొన్నారని తెలిపారు. బాలకార్మికులు, చిన్నారుల దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్?లుగా గుర్తించి చిన్నారులను విముక్తి కలిగించామన్నారు. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్?స్టేషన్లు, ట్రాఫిక్ కూడళ్ళు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాళ్ళు, దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఆపరేషన్ స్మైల్?లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ కవళికలను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సత్ఫలితాలనిచ్చిందని పేర్కొన్నారు. అనేక మంది తప్పిపోయిన పిల్లలను దర్పణ్ అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు.

ఇతర రాష్ట్రాల చిన్నారుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు అప్పగించారని వివరించారు. పిల్లలను అక్రమంగా తరలించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టామని అన్నారు. చిన్నారులను రక్షించేందుకు ఒక్కొక్క డివిజన్ లో ఒక సబ్ ఇన్స్పెక్టర్, ఇద్దరు ఏఎస్సై ఇద్దరు కానిస్టేబుళ్లు (మహిళా అధికారితో సహా) తో కూడిన ఐదుగురు సభ్యులతో కూడిన బృందాలు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.గత ఏడాది ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా 53 మందిని, ఈ ఏడాది 105 మంది చిన్నారులకు విముక్తి కల్పించి తల్లిదండ్రుల చెంతకు చేర్చామన్నారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేసిన అధికారులకు ప్రశంస పత్రాలు పోలీస్ కమిషనర్ అందజేశారు.

# హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



ఖమ్మం (సూర్య బ్యూరో):
వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన 18 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు.ఖమ్మం జిల్లాకు ఒకరు, వరంగల్ జిల్లాకు నలుగురు , మహబూబాబాద్ జిల్లాకు ముగ్గురు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 10 బదిలీపై వెళ్ళనున్నారు.

# జిల్లా పౌర సంబంధాల అధికారి గౌస్ పాషాని మర్యాద పూర్వకంగా కలిసిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు




ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
ఖమ్మం జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) ఎం.ఏ గౌస్ పాషా ని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ప్రతినిధు లు సోమవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఆయనను సమీకృత కలెక్టరేట్ లోని తన చాంబర్లో కలిసి యూనియన్ ప్రతినిధులు, గౌస్ పాషా గారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తన పరిధిలోని జర్నలిస్టుల సమస్యలపై చర్చించి, పరిష్కారానికి సహకరించాలని కోరారు. గౌస్ పాషా గారిని కలిసిన వారిలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ(సుమన్ టీవీ), ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఎనిగళ్ళ శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్ తదితరులు వున్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

## - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని
## -జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్





ఖమ్మం (సూర్య బ్యూరో):
మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరిని పరామర్శించిన

## వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్
ఖమ్మం నగరంలోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరి (దక్ష డిజిటల్ పేపర్) ని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజేఐ) ప్రతినిధులు సోమవారం పరామర్శించారు. ఇటీవల ఆమె అనారోగ్యానికి గురి కావడంతో వైద్యులు ఆపరేషన్ చేశారు. విషయం తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు, ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. ఆసుపత్రి వైద్యులు, యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఎనిగళ్ళ శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్, ప్రభాస్ తదితరులు వున్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

## - ఎమ్మెల్యే మట్ట



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం సత్తుపల్లి లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జరిగిన సమావేశానికి రాగమయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధ్యక్షత వహించిన ఎస్.కేశవరెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు రిటైర్మెంట్ తదనంతరం రావాల్సినవి ఆలస్యమౌతున్నందున కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. ముఖ్యంగా హెల్త్ కార్డులు లేక కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేక పోతున్నారనీ, సత్వరమే హెల్త్ కార్డులు అమలు అయ్యేలా చూడాలని కోరారు.వచ్చే పెన్షన్ బ్యాంకు అప్పులకు ఈ ఎం ఐ కి కూడా చాలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యలను తెలియచేసి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు, విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు ఏయస్.ప్రకాశరావు, అద్దంకి వెంకటరత్నం, వాణి, కమలకుమారి, సాంబశివరెడ్డి, యోగానంద్, బూరుగు దాసు, డి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయాలి..

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-యూరియా పంపిణీ పకడ్బందీగా చేయాలి**
**-జిల్లా అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రబీ సీజన్ ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో రబీ ధాన్య సేకరణ, యూరియా పంపిణీ, మునిసిపల్ ఎన్నికలు, జిల్లా అధికారుల హాజరు లపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని, సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు, సమస్యలు అధిగమించడానికి పరిష్కార చర్యలతో సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని, సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు.యూరియా పంపిణీ వంద శాతం యాప్ ద్వారా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు యూరియా పంపిణీ పై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. యూరియా నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరత ఉంటే ముందస్తుగానే తెలపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ స్టాఫ్ శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు. సిబ్బంది ఎన్నికల విధుల మినహాయింపుకు అధికారులు సిఫారసు చేస్తే, ప్రత్యామ్నాయ సిబ్బందిని, ఆయా అధికారులే సూచించాలన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంతో షాపులు కోల్పోయిన వారితో మాట్లాడి, స్థలం గుర్తించి, ఒక స్ట్రీట్ వెండర్ జోన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. దానవాయిగూడెం బాలికల సాంఘీక సంక్షేమ హాస్టల్ వరదల్లో దెబ్బతినగా, వసతుల కల్పన కు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ప్రతిపాదిత అన్ని పనులు పూర్తి అయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంఓఎంబి లో మిగులు పాఠశాలల పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు తమ క్షేత్ర పర్యటనలు కొనసాగించాలన్నారు. పాఠశాల, హాస్టళ్ల సందర్శన, భోజన నాణ్యత పరిశీలన, పురోగతి లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పర్యవేక్షణ, ధాన్య కొనుగోలు పర్యవేక్షణ లు





చేయాలన్నారు. అధికారుల క్షేత్ర సందర్శనల సమీక్ష చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. సిబ్బంది హాజరు మెరుగవ్వాలన్నారు. అధికారులు సిబ్బంది హాజరుపై సమీక్షించాలన్నారు. అనుమతి లేని గైర్హాజారుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నుండి సరఫరా అయిన హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే పరికరాన్ని కలెక్టర్ ప్రారంభించి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు.ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందునాయక్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డా. సుబ్బారావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థుల గెలుపు.. వైరా అభివృద్ధికి మలుపు

**-వైరా మున్సిపాలిటీలో కూటమి జెండాను ఎగురవేయాలి**
**-సిపిఐ(ఎం) బీఆర్ఎస్ కూటమి అభ్యర్థులను గెలిపించండి**
**-సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**వైరా సూర్య ఆర్ సి :--**
వైరా మున్సిపాలిటీలో ఎన్నికల్లో సిపిఐ(ఎం), బీఆర్ఎస్ కూటమి అభ్యర్థులను గెలిపించి వైరా మున్సిపాలిటీపై కూటమి జెండాను ఎగురవేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని సిపిఐ(ఎం) సభ్యుల జనరల్ బాడీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థుల పరిపాలనలో వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైందని అన్నారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపైన మున్సిపాలిటీ ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ(ఎం) పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని గుర్తుచేశారు. వ్యవసాయ రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. 57 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో నూటికి 56 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి కేవలం ఒక లక్ష 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, ఎరువుల సబ్సిడీ 20 వేల కోట్లు తగ్గించారని అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల, ఎరువుల సబ్సిడీ పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీనివలన వ్యవసాయ రంగ అభివృద్ధి 4.4 శాతం నుంచి 3.6 శాతానికి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి



అభ్యర్థుల గెలుపు వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రధాన మలుపు అవుతుందని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ(ఎం), టిఆర్ఎస్ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, పేదల నివాస సమస్యలు వంటి ప్రజా సమస్యలపై సీపీఎం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే సీపీఎం, బీఆర్ఎస్ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. అనంతరం మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులకు బీ ఫారాలను వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, మెరుగు రమణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, బాణాల శ్రీనివాసరావు, దొంతబోయిన నాగేశ్వరావు, కె.నరేంద్ర, చెరుకుమల్లి కుటుంబ రావు, మచ్చా మణి, బీఆర్ఎస్ బలపర్చిన సిపిఐ(ఎం) 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని రజిని, 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుడిమెట్ల రజిత, 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కిన్నెర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐదో వార్డులో బానోత్ చంద్రావతి ఎన్నికల ప్రచారం



**వైరా సూర్య ఆర్సి:--**
వైరామున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో శ్రీమతి కట్టా స్వరూప రాణి విజయాన్ని కాంక్షిస్తూ మాజీ శాసనసభ్యురాలు చంద్రావతి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో ప్రతి వార్డులో బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని తద్వారా వైరా మున్సిపాలిటీ అభివృద్ధి సహకరించాలని ఆమె ఓటర్లను కోరారు చంద్రావతి పర్యటనతో ఐదో వార్డులో ప్రజల నుండి మంచి స్పందన లభించింది గత నాలుగు రోజులుగా కౌన్సిలర్ అభ్యర్థిని.కట్టా స్వరూపరాణి ప్రతి ఓటమి కలుస్తూ తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు . ఈ కార్యక్రమంలో కట్టారాణి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో నీటి ఎద్దడిని తట్టుకోవడానికి పైప్లైన్లు రిపేర్లు జెసిపి ద్వారా..

**బాగు చేయిస్తున్న.. రావోజీ తండా సర్పంచ్ బాలు నాయక్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 2ఊమండల పరిధిలోని రావోజి తండ గ్రామ పంచాయతీ లో రెండు పైప్ లైన్ రిపేర్లు, మల్లన్న గూడెం గ్రామంలో రెండు చోట్ల పైప్లైన్ రిపేర్లు, జెసిపి ద్వారా గుంటలు, తీయించి, పైపులు కొనుగోలు చేసి రిపేరు చేయించడం జరిగింది.మున్యా తండాలో,ట్యాంక్ దగ్గర నుండి,పొలం వరకు పొలాల వరకు,జెసిబి తో రెండువైపులా,పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలు,గ్రామ,వార్డ్ నెంబరు,పెద్దలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రేస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు సేవలు అందించడం అభినందనీయమని లక్ష్మీపురం సర్పంచ్ మర్రి సిలువ అన్నారు. సోమవారం గ్రేస్ జనరల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తనికెళ్ళ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గ్రేస్ హాస్పిటల్ నిర్వాహకులు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు చేయటం గొప్ప విషయమన్నారు. ప్రజలందరూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో సుమారు 110 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు నరసింహారావు, ఉప సర్పంచ్ కిలారు కోటేశ్వరరావు,కొమ్ము ప్రశాంత్, గ్రామ పెద్దలు బెజవాడ మల్లికార్జునరావు, సూపర్వైజర్ అరుణ్ సందీప్, కన్వీనర్ మోదుగు వినోద్ కుమార్,సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్సవ ఏర్పాట్లపై పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం, శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో జరిగే జాతర ఉత్సవాలపై తహశీల్దార్ గంటా ప్రతాప్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన పలు శాఖల అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 15న మహాశివరాత్రి జాతర, మార్చి 3 తారీకు బాలాజీ బ్రహ్మోత్సవాలో స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు విజయవంతం అవ్వడానికి అధికారులందరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. గత సంవత్సర ఏర్పాట్ల లోటుపాట్ల గురించి చర్చించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగ్గా ఏర్పాట్లు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా సౌకర్యాలు ఉండాలన్నారు. పార్కింగ్, అన్నదానం, చలవ పందిరిలు, దర్శనం క్యూ లైన్లు, షాపుల ఏర్పాట్లు, పారిశుధ్య పనులు, మంచినీటి సరఫరా, వైద్య శిబిరాలు, ఆర్టీసీ బస్సుల సౌకర్యాలు, రోడ్డు మరమ్మతులు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్ శాఖ, వైద్యశాఖ, విపత్తు నివారణ (ఫైర్) శాఖ, ఎక్సైజ్, ఆర్టీసీ, శాఖలవారు భక్తుల సౌకర్యాల కల్పనలో అన్ని కోణాల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి, ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, ఆలయ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు, సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ మారగాని అశోక్, పాలకమండలి సభ్యులు, సిబ్బంది, పలు శాఖల అధికారులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సహజం

**– ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమేనని ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తూ జనవరి 31న ఉద్యోగ విరమణ పొందిన తుపాకుల కాశయ్య దంపతులకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అభినందన సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందిన తుపాకుల కాశయ్య దంపతులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసిన ప్రతి ఉద్యోగికి ప్రజల మన్ననలతోపాటు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని కొనియాడారు. తుపాకుల కాశయ్య ఆఫీస్ సభార్డినేట్ గా జిల్లాలోని కామేపల్లి, జిల్లా పరిషత్ కార్యాలయం, ఖమ్మం రూరల్ మండల పరిషత్ కార్యాలయం లలో పనిచేసిన ప్రతి చోటా ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం ఆరోగ్యం పై శ్రద్ధ చూపుతూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లు శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి స్కూల్ ఎన్సిసి ఆఫీసర్ శ్యాంసింగ్ కి పదోన్నతి




**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్** ఖమ్మం పట్టణంలో త్రివేణి పాఠశాలకు చెందిన P.E.T మరియు అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్(ANO) గా విధులు నిర్వహిస్తున్న శ్యాంసింగ్ కి థర్డ్ ఆఫీసర్ నుంచి సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా 11( ౨) బెటాలియన్ కార్యాలయంలో నిర్వహించిన ర్యాంక్ సెర్మని కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ , కల్నల్ ాఖ భద్ర మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ యాదవ్ యాదవ్ కలిసి శ్యాంసింగ్ భుజాలపై షోల్డర్ స్టార్స్ ను అధికారికంగా ధరింపజేశారు. ఈ కార్యక్రమం సైనిక సాంప్రదాయాలు క్రమశిక్షణతో అత్యంతవప్రదంగా నిర్వహించబడింది . శ్యాంసింగ్ ఎన్సిసి క్యాడేట్ల శిక్షణలో క్రమశిక్షణ, దేశభక్తి,నాయకత్వ లక్షణాల అభివృద్ధికి, అంకితభావంతో సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఈ పదోన్నతి లభించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా త్రివేణి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తోటి పి ఈ టి మిత్రుడు సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందడం మాకు, మా సంస్థకు,చాలా గర్వంగా ఉందని తెలియజేశారు. స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం శ్రేయోభిలాషులు సెకండ్ ఆఫీసర్ శ్యాంసింగ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**–12 జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఎంపీడీవోకి సమ్మె నోటీసు.**




**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని మండల గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు గంతాల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నెల 12 వ తారీఖున జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం గ్రామపంచాయతీ కార్మికులు ఎర్రుపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల అభివృద్ధి అధికారి సురేందర్ కి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులను చట్టాలను మోది రద్దుచేసి పనిగంటల ను పెంచే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రామ పంచాయతీ కార్మికులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు దూధిగం శ్రీనివాసరావు,వంగూరి ప్రభాకరరావు, ఎర్రగుంట కృష్ణారావు,రామకృష్ణ, బూసుపోగు ప్రసాద్, గద్దల ఆజప్ప,గోపి, చిన్న, ఈశ్వరమ్మ, మల్లేశ్వరి, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ట్రైనీ ఐఏఎస్ సౌరబ్ శర్మకు తహసిల్దార్ బాధ్యతలు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వాపురం తహసిల్దార్ గా ట్రైనీ ఐఏఎస్ అధి కారి సౌరబ్ శర్మ సోవ ువారం బాధ్యతలు చేప ట్టారు. ఆయన నెలరో జులపాటు, మార్చి 31 వరకు తహసిల్దార్‌గా విధులు నిర్వహిం చనున్నారు.ఈ సందర్భంగా ప్రస్తుతం తహసిల్దార్‌గా ఉన్న మణిధర్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వరరావు, యూడీసీ, ఆర్ఐ లీలావతి, జీపీఓలు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి...

**– పనులను ప్రారంభించిన సర్పంచ్ లాకావత్ లక్ష్మి...**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సర్పంచ్ లాకావత్ లక్ష్మి అన్నారు.మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులను సోమవారం సర్పంచ్, ఉప సర్పంచ్ మార గాని అశోక్ కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కూలికి చేతినిండా పని కల్పించాలని, రాబోయే వేసవికాలం దృశ్య కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు . కూలీల హాజరు కొలతలు వంటివి కచ్చితంగా పాటించాలని, పని ప్రదేశాల్లో నీడ, త్రాగునీటి వంటి సౌకర్యాలు కల్పించాలని, ఉపాధి హామీ చేపట్టిన కూలీలకు ఉపాధి కల్పించడమే, కాకా భూగర్భ జలాల నిల్వలు ఉండటానికి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పఠాన్ యూనిస్ ఖాన్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పాడ్యా శంకర్, ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు.

## వాలబోయిన వెంకటేశ్వర్లును పరామర్శించిన ఐజేయు



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ లో కాలుకు ప్యాక్చరై చికిత్స పొందుతున్న 58వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లును సోమవారం టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ, జిల్లా కమిటీ కోశాధికారి నాగళ్ళ శివ, నగర అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, నంచర్ల జనార్ధనా చారి, కోశాధికారి ఏలూరి వేణుగోపాలరావు, నాయకులు మేడి రమేష్ తదితరులు రాపర్తి నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి తొందరగా ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షించారు.

## గుర్తు తెలియని మృత దేహానికి అంత్య క్రియలు నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): ఇటీవల ఖమ్మం జి ఆర్ పి పోలీస్ పరిధిలో ఖమ్మం రైల్వే స్టేషన్ పరిసరాల్లో గుర్తుతెలియని యాచకుడుకి రైలు ఢీకొనగా జి ఆర్ పి పోలీస్ వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల లో చేర్చగా చికిత్స పొందుతూ మృతి చెందాడు .మృతదేహాన్ని మార్చురి లో భద్రపరిచినారు మృతుడి కొరకు ఇప్పటివరకు ఎవరూ రానందున మృతదేహాన్ని అంత్యక్రియలు నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి ఖమ్మం జీ.ఆర్పీ పోలీసులు లిఖితపూర్వకంగా పత్రం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ మార్చురి వద్దకు చేరుకొని జీ.ఆర్.పి పోలీస్ వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని మార్చురీ నుండి స్వాధీనం చేసుకొని గౌరవప్రదంగా నగరంలోని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ ఎలక్షన్ల భాగంగా పోలింగ్ స్టాఫ్ (పిఓ)ల శిక్షణ కార్యక్రమం



కల్లూరు, ఫిబ్రవరి 2(సూర్య న్యూస్): మున్సిపాలిటీ సెకండరీ ఎలక్షన్ల సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ సెకండరీ ఎలక్షన్ల భాగంగా పోలింగ్ స్టాఫ్ (పిఓ)ల శిక్షణ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ హై స్కూల్లో పోలింగ్ ఆఫీసర్లు (పీఓలు), ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పాల్గొని, ఎన్నికల ప్రక్రియలో జాగ్రత్తలు, బాధ్యతలు, సూచనలు, సలహాలు అందించారు. ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్ద జరిగే పనులు, ఓటర్లకు సహాయం, రికార్డుల ఖచ్చితత్వం వంటి అంశాలపై సబ్ కలెక్టర్ వివరంగా చర్చించారు. మాస్టర్ ట్రైనీ (టి ఓ టి)ల ద్వారా 41 మంది పి ఓ లకు శిక్షణ అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం. రామదుర్గారెడ్డి, ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ చలపతిరావు, ఎమ్మార్వో సాంబశివుడు, మాస్టర్ ట్రైనిస్ మురళి మోహన్, చెన్నకేశవ రెడ్డి, సత్యం, ఎన్నికల స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## మంగాపురం తండా సర్పంచ్ ఔదార్యం



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
మండలం లోని మంగాపురంతండా సర్పంచ్ దీరావత్ ఆశోక్ రాణి ఔదార్యం ను చాటుకున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం లో గుమస్తాగా పని చేస్తున్న నాగ మాతృమూర్తి సోమవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ ధీరావత్ ఆశోక్ రాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యాక్షులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి దంపతులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. అంత్యక్రియల నిమ్మిత్తం రూ.5 వేల ను కుటుంబ సభ్యలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు,సోసైటీ మాజీ అధ్యక్షుడు బాలాజీ, మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యా,గ్రామ పెద్దలు భూక్యా గోబ్రియా,కిషన్ రెడ్డి,నరేష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన పొందిన ఈసీఈ విద్యార్థునులు

### -ప్రియదర్శిని మహిళ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విద్యార్థునుల విద్యుత్ కేంద్ర పరిశ్రమ సందర్శన

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కు ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాల ఈసీఈ విభాగం విద్యార్థునులు పరిశ్రమ సందర్శన నిర్వహించారు. చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ,విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకునే విజ్ఞానాన్ని పరిశ్రమల సందర్శనల ద్వారా ప్రాక్టికల్‌గా అనుభవించాలని, ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా. బి. గోపాల్ మాట్లాడుతూ,ఈ సి ఈ విభాగం విద్యార్థులకు నిర్వహించిన ఈ కేటీపీఎస్ పారిశ్రామిక సందర్శన ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకునే సిద్ధాంత పాఠ్యాంశాలను పరిశ్రమలలో ప్రత్యక్షంగా చూసి అర్థం చేసుకోవడం ద్వారా వారి అవగాహన మరింత బలపడుతుందని, ఇలాంటి సందర్శనలు విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, పరిశ్రమలో అమలులో ఉన్న ఆధునిక పరికరాలు, కంట్రోల్ ప్యానెల్ కమ్యూనికేషన్ సిస్టమ్, నియంత్రణ వ్యవస్థలు, విద్యుత్ ఉత్పత్తి విధానాలపై స్పష్టమైన దృక్పథాన్ని అందిస్తాయని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అకడమిక్ జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ అనుభవాన్ని కూడా సంపాదించాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే మా కళాశాల ముఖ్య లక్ష్యమని తెలిపార ం.కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అకడమిక్ బోధనతో పాటు పరిశ్రమ అనుభవం కూడా అత్యంత అవసరమని, ఇలాంటి పరిశ్రమ సందర్శనలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలను రేకెత్తించి, పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయని , భవిష్యత్తులో వారు ఉద్యోగ రంగంలోకి అడుగుపెట్టేటప్పుడు అవసరమైన ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను కూడా అందిస్తాయని తెలిపారు. ఈసీఈ విబాగాధిపతి రమేష్ మాట్లాడుతూ, ఈ సందర్శన





ద్వారా విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, పవర్ ప్లాంట్‌లో ఉపయోగించే ఆధునిక సాంకేతిక టెక్నాలజీ, బాయిలర్, జనరేటర్, కూలింగ్ టవర్స్, నియంత్రణ వ్యవస్థలు, భద్రతా ప్రమాణాలపై ప్రత్యక్ష అవగాహన పొందారని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ప్రాక్టికల్ జ్ఞానం పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. పరిశ్రమలోని ఇంజనీర్లు విద్యార్థులకు వివిధ విభాగాల పనితీరును వివరించి, కెరీర్ అవకాశాలపై మార్గనిర్దేశం చేశారు. కళాశాల యాజమాన్యం ఇలాంటి పరిశ్రమ సందర్శనలు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొంది. ఈ సందర్శనను విజయవంతంగా నిర్వహించిన ఈసీఈ విభాగ అధ్యాపకులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్శనలో ఈసిఈ విభాగం అధ్యాపకులు ఎం. ప్రవీణ్ కుమార్, కె సంధ్యా రాణి, మరియు థర్డ్, ఫైనల్ ఇయర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న

# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలపై కళాశాలపై చర్యలు తీసుకోవాలి

### -ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్,ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి వారి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు గోకినపల్లి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ . ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు ఎటువంటి నిబంధనలు పాటించకుండా అక్రమంగా ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయన్నారు. ఇంకా 2025--26 విద్యా సంవత్సరం ముగియకముందే వచ్చే విద్యా సంవత్సరం 2026--27 సంబంధించిన అడ్మిషన్లను అక్రమంగా చేర్చుకుంటున్నారన్నారు. మాఫియా తరహాలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు లక్షలాది రూపాయల ఫీజులను ముందస్తుగానే వసూలు చేస్తున్నాయన్నారు. బహాటంగానే బోర్డులు పెట్టి అడ్మిషన్లు చేస్తున్న చర్యలు తీసుకోవలసిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. అనేక పాఠశాలలు టెక్నో, ఈటెక్నో, ఒలంపియాడ్, జీనియస్, ఇంటర్నేషనల్ పేరుతో కొనసాగుతున్నాయి. ఇలాంటి తోక పేర్లతో కొనసాగవద్దని ఇదివరకే జీవో నెంబర్ 1, జీవో 100, విద్యా హక్కు చట్టం చెప్తున్నాయన్నారు. ఈ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రణ చట్టం అమలు కావడం లేదు అన్నారు. క్వాలిఫైడ్ టీచర్స్, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మౌలిక వసతులు టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది లేరు. లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నా దానికి




తగ్గట్టు విద్యార్థులకు వసతులు కల్పించడం లేదన్నారు. అదేవిధంగా విద్యాహక్కు చట్ట ప్రకారం 25 శాతం అడ్మిషన్లను పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలి. కానీ అమలు చేయడం లేదు. కావున నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని నవీన్ నికోలాస్ కి వినతిపత్రం ఇచ్చామనీ తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో తనిఖీలు నిర్వహించాలని నిబంధనలను పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు ఎస్ ఆర్. అండ్ బి.జీ.ఎం.ఆర్ డిగ్రీ కళాశాల కేయూ పీజీ కళాశాల అనుబంధంబిపిడి కళాశాలకు గర్ల్స్ హాస్టల్ లో ఏర్పాటు చేయాలని ఈ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాము శ్రీకాంత్ విశ్వంత్ వెంకీ సాయి లక్ష్మి సుమ పాల్గొన్నారు.

# తెల్దర్పల్లిలో వేడి పుట్టిస్తున్న కాంగ్రెస్

**- 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తమ్మినేని మంగతాయి వైఫ్ ఆఫ్ తమ్మినేని కృష్ణయ్య ( లేట్ ) ప్రచారం జోరుగా**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

సన్నటి వరకు స్తబ్దుగా ఉన్న కాంగ్రెస్ క్యాడర్ సోమవారం నుంచి ప్రచారంలో స్పీడ్ పెంచారు. మున్సిపల్ కార్యాలయం పై కాంగ్రెస్ జెండా ఎగరేయ్యాలనే గట్టి లక్ష్యంతో 15వ వార్డుల్లోనూ కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తున్నారు. దీంతో ఏ వార్డులో దూసినా మూడు రంగుల జెండా రెపరెపలు జోరుగా కనిపిస్తున్నాయి.. ఇంటింటి ప్రచారంలో గడపగడపకు కాంగ్రెస్ నినాదంతో ప్రచా రంలో ఊరెత్తిస్తున్నారు మీ ఇంటి ఆడపడుచు నన్ను ఆశీర్వదించండి అంటూ ఇంటింటి ప్రచారం




నిర్వహిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి పరిపాలనలో చేపడుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ఓటెయ్యా లని ఎదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నెంబర్ వన్ స్థానంలో రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా చేస్తానని అభయమిచ్చిన రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో 15వ వార్డు ను అభివృద్ధివైపు సంక్షేమ వైపు నడిపిస్తానని వారు అభయమి చ్చారు. వార్డు లోని ఓటర్లందరూ కాంగ్రెస్ పార్టీకే తమ యొక్క మద్దతును తెలి యజేస్తున్నారని జోరుగా హుషారుగా



వందలాది మంది కార్యకర్తలు విస్తృత ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు దుంపల వీరభద్రం, కొప్పుల రాజు కొప్పుల రాజు, అప్పులో నాగేశ్వరరావు, కోట మట్టి గోపయ్య, గజ్జి వీరబాబు గ్రామ అధ్యక్షుడు కాంగ్రెస్ , మాధురిబోయిన శ్రీను, వినోద్ అభిషేక్, మహేష్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 16వ వార్డు కౌన్సిలర్‌గా సిపిఐ అభ్యర్థి దామాల దయాకర్‌ను గెలిపించండి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 2 :**

ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు 16వ వార్డు కౌన్సిలర్ గా భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి దామల దయాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బి ఫారం ఇచ్చిన సందర్భంగా సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ కార్మికులు కష్టజీవుల ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కల్లూరు తో పాటు ఏడు గ్రామపం చాయతీలు కలిసి నూతనంగా మున్సిపాలిటీ ఏర్పడిందని పారిశుద్ధ్యం డ్రైనేజీ తదితర అనేక సమస్యలు తీష్టవేశాయని అన్నారు. పరిపాలన సిబ్బంది పారిశుధ్యం కార్మికుల కొరత ఉందని, ఇప్పటికే కార్మికులు ఆరు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్మికుల,ప్రజల స్థానిక అభివృద్ధి సమస్యలపై అవగాహన కలిగిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి దామాల దయాకర్ ని గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేసారు.గడచిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో సిపిఐ సహకారంతో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించిందని ఈ ఎన్నికల్లోనూ కలిసి పని చేయాలని ప్రయత్నించామన్నారు. కాంగ్రెస్ నుండి సానుకూల స్పందన లేకపోవడంతో ఒంటరిగానే సిపిఐ ఒక స్థానంలో పోటీ చేస్తున్నదని అవార్డులో స్థానిక కాంగ్రెస్ వాదులు ప్రజాస్వామిక వాదులు సిపిఐ అభ్యర్థి గెలుపుకు సహకరించాలని కోరారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, అభ్యర్థి దామల దయాకర్ ఎఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



స్టార్ ఊపి యాదవ్ సహకారంతో సోమవారం ఆదరణ సేవా ఫౌండేషన్ లోని వృదులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థా పకురాలు నిస్సి భోజనం అందజేసిన స్టార్ ఊపి యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషా లతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు.

# పారిశుద్ధ్య పనుల పట్ల అప్రమతంగా ఉండాలి

## -జిల్లా పంచాయతీ అధికారి టి.రాంబాబు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ పంచాయతీలో పారిశుద్ధ్య పనుల పట్ల అప్రమతంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి టి.రాంబాబు ఆదేశించారు. డీపీవో సోమవారం మేజర్ పంచాయతీ ని సందర్శించారు. చెత్తచెదారం కలిగిన ప్రాంతాలను పరిశీలించారు. పారిశుద్ధ్యం పనుల పట్ల అసంతృప్తి ని వ్యక్తం చేశారు.సిబ్బంది పై అగ్రహాం వ్యక్తం చేశారు. అవసరమైతే తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అనంతరం క్షేత్ర స్థాయిలో దగ్గర ఉండి చెత్త ను తొలిగించే పనులు చేయించారు.పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ... జిల్లాలో పారిశు ద్ధ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తు సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం కోసం పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.ప్రతీ పంచాయతీలో పాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. దోమల నివారణకు పాగింగ్ తప్పనిసరిగా చేయించాలని సూచించారు. పంచాయతీలలో తాగునీటి సమస్యలను తీర్చేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో మంగళవారం నుంచి సర్వే చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కొత్తగా ఎన్నికైన సర్పంచులకు మొదట విడతలో 190



మందికి శిక్షణ అందించినట్లు తెలిపారు. మంగళవారం నుంచి జరగాల్సిన రెండో విడత సర్పంచ్ల శిక్షణ మున్సిపల్ ఎన్నికల కారణంగా తాతకాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తిరిగి 17 నుంచి నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 571 పంచాయతీలలో 5,300 మంది వార్డు సభ్యులకు ఈనెల 20 నుంచి ఆయా మండల స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 48 శాతం పనులు వసూలు చేసినట్టు తెలిపారు. మార్చినాటికి నూరు శాతం సాధిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్.శివ,సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి,కార్యదర్శి శ్రీనివాస్ లు ఉన్నారు.

# పోలీసులపై అసభ్య పదజాలం సహించేది లేదు

**- కఠిన చర్యలు తీసుకోవాలి**

**-రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులపై అసభ్యకరమైన, ద్వేష పూరిత పదజాలాన్ని ప్రయోగించడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఖమ్మం పట్టణంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నిరసన తెలిపిన రాజ్యాంగ పరిరక్షణ వేదిక శ్రేణులు. . బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఆధారంగా కర్తవ్యబద్ధంగా శాంతి- భద్రతలు కాపాడుతున్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ఇలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా విధులు నిర్వహిస్తున్న ఐపీఎస్ అధికారి. గౌస్ ఆలం ను వారి సామాజిక వర్గం పేరుతో కించ పరిచే విధంగా సంభోధించడం తీవ్రమైన తప్పిదమని సయ్యద్ సాదిక్ అలీ పేర్కొన్నారు. అలాగే ప్రెస్‌మీట్లలో “పోలీసుల లాగుల్లో తొండలు వదులుతాం” వంటి మాటలు ఐపీఎస్ అధికారి సజ్జనార్ ను మరియు, మొత్తం పోలీస్ వ్యవస్థపై అవమానకర మాట్లాడిన జీవన్ రెడ్డి లు అహంకారపూరితంగా రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహిస్తున్న వారిపై దాడిగా భావిస్తున్నామని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు ఇలాంటి వ్యాఖ్యలు పోలీసుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని, ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని కూల్చే ప్రమాదం ఉందన్నారు.అసభ్య భాషను



రాజకీయ సంస్కృతిగా మార్చే ప్రయత్నాలు సమాజానికి హానికరమని, ఇలాంటి సంస్కారహీనతను ప్రోత్సహించే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ద్వేషపూరిత వ్యాఖ్యలు (హేట్ స్పీచ్) చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని మళ్లీ ఇలాంటి మాటలు రాకుండా ప్రభుత్వం ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు.

రాజ్యాంగ పరిరక్షణ వేదిక పోలీస్ వ్యవస్థకు అండగా నిలిచి వారి మనోధైర్యాన్ని బలపరుస్తుందని ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ స్పష్టం చేశారు.ఈ అంశంపై రాజ్యాంగ పరిరక్షణ వేదిక , జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారులు సయ్యద్ ఇస్మాయిల్. ఖాసిం షేక్ అహమ్మద్( మున్నా) హబీబ్.రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు సుభాని. ఖలీమ్. అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నులకు స్వర్గం - పేదలకు శాపం

**-: ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్**
**-సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు : ఎస్.కె. ఖాసిం**

వైరా సూర్య ఆర్ సి :-
ప్రజల దారిద్ర్యాన్ని నిర్మూలించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సంపన్న వర్గాలకు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చే విధంగా ఉంది. పేదల మౌలిక అవసరాలను, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా కాకుండా, కనీస అవసరాలను కూడా తీర్చలేని ఈ కేంద్ర బడ్జెట్‌ను ప్రజలంతా నిరసించాలి.సామాన్య ప్రజలకు అందుబాటులో లేని ఈ కేంద్ర బడ్జెట్ పూర్తిగా సంపన్న వర్గాల కోసమే ఉపయోగపడుతోంది. వంటగ్యాస్, ఎరువులు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) వంటి ప్రజలకు అత్యవసరమైన అంశాలను ఈ బడ్జెట్ పూర్తిగా పట్టించుకోలేదు. మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ తీవ్ర నిరాశను మిగిల్చింది. ప్రజల ఆర్థిక సంక్షోభాలకు నివారణ చూపే సంక్షేమ పథకాలు ఇందులో కనిపించడం లేదు. తెలంగాణ ప్రజల చిరకాల డిమాండ్ అయిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించలేదు.సామాన్య ప్రజలను పూర్తిగా విస్మరించి, సంపన్న వర్గాలకు, పెద్ద పెద్ద కార్పొరేట్లకు ఊతమిచ్చే విధంగా కేటాయింపులు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తోంది. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంపన్న వర్గాలకు పూర్తిగా అనుకూలమని ఈ బడ్జెట్ మరోసారి తేటతెల్లం చేసింది.భారతదేశంలో నిరుద్యోగం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. రైతుల దివాలా సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధరలు, ఉపాధి కూలీల వేతనాలు వంటి కీలక అంశాలకు తగిన బడ్జెట్ కేటాయింపులు లేవు. ధనిక వర్గాల ప్రయోజనాల కోసం మేడిపండు, తేనెపూతలతో ఈ బడ్జెట్ రూపొందించబడింది. లక్షలాది చిన్న పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఈ బడ్జెట్ వల్ల ఏర్పడుతోంది.వ్యవసాయ రంగం, విద్య, వైద్యం వంటి ముఖ్యమైన రంగాలకు అదనంగా నిధులు కేటాయించలేదు. మౌలిక వసతులు, సంక్షేమ రంగాలకు కోతలు మొదలయ్యాయి. ఉద్యోగాలు కల్పించేందుకు కొత్త అవకాశాలు ఈ బడ్జెట్‌లో కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా బీజేపీ పాలిత కేంద్రం, ప్రతిపక్ష రాష్ట్రాలపై వివక్ష చూపే విధంగా వ్యవహరిస్తోంది. రాష్ట్రాల నుంచి పన్నులు వసూలు చేసుకుంటూ, నిధుల కేటాయింపుల్లో అన్యాయం చేస్తోంది.పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల ఆయిల్ కంపెనీల దోపిడీ మరింత పెరుగుతోంది. దీని భారం పూర్తిగా సామాన్య ప్రజలపై పడుతోంది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే చర్యలు ఈ బడ్జెట్‌లో ఎక్కడా కనిపించలేదు. కనీసం పంటలకు గిట్టుబాటు ధరల విషయంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకోలేదు.బయ్యారం స్టీల్ ప్లాంట్ సాధ్యతపై అధ్యయనం చేయాలనే డిమాండ్ ఉన్నప్పటికీ, ఈ బడ్జెట్‌లో దాని గురించిన ప్రస్తావన లేదు. వ్యవసాయ రంగానికి రూ.1.27 లక్షల కోట్ల కేటాయింపులు చేశామని ప్రభుత్వం చెబుతున్నా, గత బడ్జెట్‌తో పోలిస్తే కేవలం 7 శాతం పెరుగుదల మాత్రమే ఉంది. ఇది అంకెల్లో తప్ప, ఆచరణలో రైతులకు ఉపయోగపడేలా లేదు.ఎరువుల సబ్సిడీగా రూ.1.71 లక్షల కోట్లు ప్రకటించినప్పటికీ, యూరియా కొరతను అధిగమించేందుకు తీసుకునే చర్యలపై స్పష్టత లేదు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ప్రణాళిక ఈ బడ్జెట్‌లో లేదు.దేశంలో మహిళలపై రోజురోజుకు హత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నప్పటికీ, మహిళా రక్షణ కోసం ప్రత్యేక నిధుల కేటాయింపులు లేవు. దేశంలో కోట్లాది మంది కౌలు రైతులు ఉన్నారు, కానీ వారికి ఎలాంటి రక్షణ లేదు. భూమిలేని పేదలు కోట్లాదిమంది ఉన్నప్పటికీ, వారి కోసం భూమి కేటాయింపులు గానీ, ప్రత్యేక పథకాలు గానీ లేవు.ఈ కొత్త బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి సరిపడ నిధులు కేటాయించలేదు. 125 రోజులు పని దినాలు పెంచామని గొప్పలు చెప్పిన మోడీ ప్రభుత్వం, దానికి తగిన బడ్జెట్ కేటాయింపులు చేయలేదు. ఈ బడ్జెట్‌లో ఉన్న ఉపాధి పనులే ఊడబీకేటట్టు ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా 125 రోజులు పని దినాలు కల్పించాలంటే సుమారు రూ.3 లక్షల కోట్ల




అవసరం ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. కానీ ఈ బడ్జెట్‌లో ఉపాధికి కేవలం రూ.95 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది పాత ఉపాధి కూలీల బకాయిలకే సరిపోని పరిస్థితి ఉంది.ఉపాధి కూలీలు దేశంలో కోట్లాదిమంది ఉన్నారు. 2008 కరువు కాలంలో, కరోనా సమయంలో ఉపాధి హామీ పథకం ప్రజలకు ఎంతో ఉపయోగపడింది. అలాంటి పథకాన్ని అనేక ఆంక్షలతో కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది. ఉపాధి పనుల ద్వారా దేశంలో 18.63 శాతం దళితులు, 17.32 శాతం ఇతర అణగారిన వర్గాలు ఉపాధి పొందుతున్నారు. గత ఏడాది 12.5 కోట్ల పని దినాలు కల్పించగా, ఈ ఏడాది కేవలం 7.5 కోట్ల పని దినాలకే పరిమితం చేశారు. రాష్ట్రంలో 57.46 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా 1.21 కోట్ల మంది ఉపాధికి ఉపాధి దొరుకుతుంది. 100 నుంచి 125 దినాలను పెంచి అర్హులైన వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది ప్రభుత్వాలపై ఉంది. కొత్తగా జాబ్ కార్డులు లేని లక్షలాది మందికి వెంటనే జాబ్ కార్డులు ఇవ్వాలి.ఉపాధి ఖర్చులో రాష్ట్రాలు 40 శాతం భరించాలనే కొత్త నిబంధనలను కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తోంది. ఇప్పటికే రాష్ట్రాలు 10 శాతం ఖర్చు కూడా భరించలేని పరిస్థితిలో ఉన్నాయి. ఇది ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా సమాధి చేయాలనే ప్రయత్నంగా కనిపిస్తోంది.గ్రామీణ ప్రజలకు ఆరోగ్యం దెబ్బతింది, విద్య అందుబాటులో లేదు. ఆకలి చావులు, కరువు కాటకాలు, పనుల లేమితో వలసలు పెరుగుతున్నాయి. మైక్రో ఫైనాన్స్ అప్పుల భారంతో గ్రామీణ మహిళలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. కుటుంబాల్లో ఆర్థిక ఒత్తిళ్ల వల్ల గొడవలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయి.ఈ పరిస్థితుల్లో గ్రామీణ ప్రజలకు 125 రోజులు పని కల్పించి, రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.ఈ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకం, రైతు వ్యతిరేకం, మహిళా వ్యతిరేకం, సామాన్యుల వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌కు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాల్లోకి రావాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిస్తోంది.

## సిపిఐ గెలుపుతోనే అభివృద్ధి

**-అందుబాటులో ఉంటాం.. సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దుతాం**
**-28వ వార్డు సిపిఐ అభ్యర్థి దండి రంగారావు**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
28వ వార్డు ప్రచారంలో దూసుకుపోతున్న సిపిఐ పార్టీ అభ్యర్థి దండి రంగారావుఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల్లో 28 వార్డు నుంచి సిపిఐ పార్టీలు బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థిని గా దండి రంగారావు ప్రచారంలో దూసుకుపోతున్నారు ఏదులాపురం మున్సిపాలిటీ లోని 28వ వార్డులు నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం సోమవారం నిర్వహించారు ప్రచారంలో దండి రంగారావు మంచి స్పందన లభించింది. అనేక సంక్షేమ పథకాలను డ్రైనేజీ సిమెంట్ రోడ్లు మౌలిక సదుపాయాలను ప్రజలకు అందించిన అనుభవంతో ఈ ఎన్నికల్లో 28వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు. వార్డులో అందరికీ పరిచయమైన వ్యక్తిగా ప్రతి మనిషిని పేరు పెట్టి పిలిచి ఆప్యాయంగా పలకరించి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతి బజారునందు మహిళలు ఆమె కు అండ దండగ ఉంటామని హామీ ఇస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాల నాగయ్య ను ఆశీర్వదించారు. ఈ ప్రచార కార్యక్రమంలో 28వ వార్డు ఇంచార్జ్ నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ తదితరులు పాల్గొన్నారు.

## లక్షలు వెచ్చించి...లక్షణంగా మరిచారు!

**-నిర్మించారు... నిర్లక్ష్యంగా వదిలేశారు**
**-నిరుపయోగంగా మారిన కుర్నవల్లిలో వాటర్ ట్యాంక్**
**-ఐదేండ్లు దాటిన ఐదు లీటర్లు కూడా ఎక్కించని అధికారులు**
**-జీతాల కోసమే జాబులా అని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు**




తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-
గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి నల్లాల ద్వారా నీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి,లక్షలు వెచ్చించి వాటర్ ట్యాంకులు నిర్మించిన కొంతమంది అధికారులు లక్ష్యాన్ని మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిచడంతో ప్రజాధనం వృధా అవుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో మంచినీటి సమస్యను తీర్చేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 120 కి.లీ,60 కి.లీ సామర్థ్యంతో వాటర్ ట్యాంకులను నిర్మించారు. అనంతరం మారిన రాజకీయ పరిణామా లతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటమే కాకుండా,బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో రాష్ట్ర ప్రజలకు ఇంటింటికి నల్లాల ద్వారా ఫ్లోరైడ్ రహిత రక్షిత మంచినీటిని అందించాలనే లక్ష్యంతో కోట్ల రూపాయలను ఖర్చు చేసి మిషన్ భగీరథ కార్యక్రమానికి చేపట్టింది. ఈ పథకం ద్వారా కుర్నవల్లి గ్రామంలో 20.66 లక్షల రూపాయల వ్యయంతో 60కి.లీ, 34.80 లక్షల రూపాయల వ్యయంతో 120కి.లీ సామర్థ్యంతో కూడిన మరో రెండు వాటర్ ట్యాంకులను నిర్మించింది.ఇందులో రోడ్డు మరమ్మత్తుల సమయంలో గతంలో నిర్మించిన 120కి.లీ సామర్థ్యం కలిగిన ఒక వాటర్ ట్యాంకు కు మిషన్ భగీరథ కలెక్షన్ ఇవ్వకపోగా,సుమారు ఐదేండ్ల క్రితం 34.80 లక్షల రూపాయలతో 120కి.లీ సామర్థ్యం తో నిర్మించిన వాటర్ ట్యాంకును నేటి వరకు చుక్క నీరు ఎక్కించకుండా నిర్లక్ష్యంగా



వదిలేశారు.ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కొండల పై బాగానికి సైతం నీరెక్కిస్తున్న ఈ రోజుల్లో కుంటి సాకులు చూపిస్తూ ఐదేళ్లుగా నీటిని ఎక్కించకుండా జీతాల కోసమే మా జాబులు అనేటట్టు కొంతమంది అధికారులు వ్యవహరిస్తూ కాలం వెళ్లబుచ్చుకుంటున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దీంతో గ్రామ ప్రజలకు రక్షిత మంచినీటిని అందించాల్సిన వాటర్ ట్యాంక్ నేడు గ్రామానికి దిష్టిబొమ్మలా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీనికి తోడు నీటి సరఫరాకు నాణ్యతలేని పైపులు వేయడంతో తక్కువ సామర్థ్యం అన్న ట్యాంకుల ద్వారా నీటి సరఫరా అంతంత మాత్రం గానే జరుగుతు ఉందని,దీంతో రక్షిత మంచినీటిని అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం కాస్త నీరుగారిపోతుందన్నారు.ఈ సమస్యల వలన గ్రామస్తులు ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఆనాటి నీటి సౌకర్యాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని,ఒకవేళ ప్రకృతి వైపరీత్యం,అనివార్య కారణాల వలన ఏదైనా సమస్య తలెత్తితే తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తులు తమ గోడును విన్నవించుకుంటున్నారు.

# కల్లూరు సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందిస్తున్న పాత్రికేయ మిత్రులు

**-టీ టీడీపీ సిపిఐ పార్టీ నాయకులు**
**-జర్నలిస్టు పై దాడికి నిరసన కార్యక్రమం**
**-దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి టి టిడిపి సిపిఐ పార్టీలు డిమాండ్**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 2 :**
హైదరాబాదులో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద కెమెరా జర్నలిస్టు పై బిఆర్ఎస్ పార్టీ వారు దాడి కి పాల్పడిన ఘటనకు నిరసనగా కల్లూరులో సోమవారం జర్నలిస్టుల మిత్ర బృందం ఆధ్వర్యంలో సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ టీటీడీపీ పార్టీ నాయకులు సింగు నరసింహారావు కాకర్ల రంగారావులు మాట్లాడుతూ ఏబీఎన్ జర్నలిస్ట్ పై దాడి ఘటన పట్ల వారు తీవ్రంగా ఖండించారు బిఆర్ఎస్ పార్టీ వారు పత్రికా స్వేచ్ఛను హరించేలా దాడులకు పాల్పడటం ఎంత వరకు సమర్థనీయం కాదన్నారు ప్రజాస్వామ్యంలో పత్రికా రంగం పై దాడి చేయటాన్ని చూస్తే రాజ్యాంగాన్ని హరించినట్లేనని వారు పేర్కొన్నారు భవిష్యత్తులో పత్రికా రంగం పై దాడులకు పాల్పడకుండా రాజకీయ పార్టీల వారు తమ శ్రేణులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని వారు సూచించారు ఏబీఎన్ కెమెరా జర్నలిస్ట్ పై దాడికి పాల్పడిన వారి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పత్రికా రంగం పై దాడులకు పాల్పడే సంస్కృతిని విరమించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ నిరసనకు సిపిఐ పార్టీ దండు ఆదినారాయణ దామాల దయాకర్ టీటీడీపీ నాయకులు కాకర్ల రంగారావు జాస్తి శ్రీనివాసరావు జి విజయదాసులు కూడా తమ సంఘీభావని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.



# ఘనంగా భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు...

**-అభిమానులు కోలాహలం...**





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
ఏదులాపురం గ్రామంలో శనివారం రాజకీయ సందడితో దద్దరిల్లింది. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విశ్వాసపాత్రుడు, పాలేరు నియోజకవర్గ క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు పండుగను తలపించాయి. సాయి గణేష్ నగర్లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలిరావడంతో పరిసర ప్రాంతాలు జనసముద్రంగా మారాయి.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలు ఘనంగా జరిగాయి. మంత్రి కి రెండు కళ్లలా వ్యవహరిస్తూ నియోజకవర్గ బాధ్యతలను భుజాన వేసుకున్న దయాకర్ రెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు ఒకే వేదికపై కనిపించడంతో కార్యకర్తల్లో కొత్త జోష్ వెల్లివిరిసింది.దయాకర్ రెడ్డి చేతుల మీదుగా శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేయగా, ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కేరింతలతో వేదిక మార్మోగించారు.ఈ కార్యక్రమం కేవలం జన్మదిన వేడుకగానే కాకుండా కాంగ్రెస్ శ్రేణుల బలాన్ని ప్రతిబింబించే ఆత్మీయ సమ్మేళనంగా మారింది. "పొంగులేటి ఆశయమే మన మార్గం -- ప్రజల సేవయే మన లక్ష్యం" అంటూ నినాదాలు మార్మోగాయి. భారీ కేకులు, పుష్పమాలలతో అభిమానులు తమ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఎటు చూసినా కాంగ్రెస్ జెండాలు, కార్యకర్తల కేరింతలే కనిపించాయి. సాయి గణేష్ నగర్ ప్రాంతమంతా హస్తం శ్రేణుల ఉత్సాహంతో నిండిపోయింది.ఈ వేడుకలు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలాన్ని, నాయకత్వంపై కార్యకర్తలకు ఉన్న విశ్వాసాన్ని మరోసారి స్పష్టంగా చూపించాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కూసుమంచి రామలింగేశ్వర ఆలయంలో శివరాత్రి ఏర్పాట్లకు ముమ్మరం చేయాలి...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మహాశివరాత్రి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కూసుమంచి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సమన్వయ సమావేశం జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పండుగ ఏర్పాట్లు పక్కాగా ఉండేలా అధికారులు, ఆలయ నిర్వాహకులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.ఈ సమావేశానికి ఆలయ పునర్నిర్మాణ కర్త సాధు వీర ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల రెవెన్యూ అధికారి, మండల అభివృద్ధి అధికారి, మండల వైద్యాధికారి, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, శివ స్వాములు, భక్తులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు,శివరాత్రి రోజున భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున తగిన భద్రతా చర్యలు, వైద్య సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని అధికారులకు సూచించారు. దర్శనాల సమయంలో క్రమశిక్షణ పాటించేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. సమన్వయ సమావేశం అనంతరం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్ను ఆలయ ప్రాంగణంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి రవికుమార్, ఎంపీడీవో జస్వంత్ కుమార్, వైద్యాధికారి సాయికుమార్, సర్పంచి కృష్ణవేణి, ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ ఆలయ కార్య నిర్వహణ అధికారి కాముని శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి నీరజ, గ్రామ పెద్దలు, శివ స్వామి భక్తులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

**-కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట కార్మికుల నిరసన**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణికారేపల్లి ఫిబ్రవరి రెండో తారీఖు ఈ రైల్వే కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సింగరేణి రైల్వే స్టేషన్ ఎదుట మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు.జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐఆర్ఎఫ్,ఎస్సీఆర్ఎంయూ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళనను చేపట్టారు.ఈసందర్భంగా ఎస్సీఆర్ఎంయూ దోర్నకల్ బ్రాంచ్ చైర్మన్ చరణ్ నాయక్ కార్యదర్శి అంజియాదవ్ లు మాట్లాడుతూ..8వ వేతన సంఘం సిఫార్సులను వెంటనే అమలు చేయాలని,సేఫ్టీ కేటగిరి సిబ్బందికి రిస్క్ హార్డ్ షిఫ్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ట్రాక్ మెయింటెనర్ల అందరికి రూ.4200 గ్రేడ్ పే వేతనం అమలు చేయాలన్నారు. డెరక్టు రిక్రూట్మెంట్ కోటాలో 10శాతం పోస్టులు ఎల్డీసీఈ కు కేటాయించాలన్నారు. రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సీఆర్ఎంయూ అసిస్టెంట్ సెక్రటరీలు కరణ్ సింగ్, బాలాజీ, వైస్ చైర్మెన్లు సుందరయ్య,అరుణ్, యూత్ కమిటీ సభ్యులు బెజవాడ కళ్యష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వలస కూలీల ప్రేమ జంటను ఒక్కటి చేసిన రైతులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మధ్యప్రదేశ్ కు చెందిన వలస కూలీలు ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని మోటాపురం లోని భూక్యా మోహన్ రావు,భూక్యా లక్ష్మణ్ లు అనే రైతులకు మిర్చి తోటలో కాయలు వేరేం దుకు ఓ ముఠా వస్తారు.ఇలా దాదాపు ఐదేళ్ల నుంచి గ్రామంకు వలస వచ్చి,4 నెలలు పాటు గ్రామంలో మిర్చి తోటలో ఇతర పనులు చేసుకునే వారు.మిర్చి తో పాటు ఇతర పనులు చేసుకుని తిరిగి వారి సొంత గ్రామం కు వెళ్లారు.ఇలా వచ్చిన గుంపులో ఓ జంట ప్రేమలో పడ్డారు.పూల్సింగ్ (24),ఆశా (19) అనే ఇరువురు గత మూడేళ్ల గా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ ను గుర్తించిన సదరు రైతు సోద రులు ఇరువర్గాల తల్లిదండ్రులను ఫోన్ ద్వారా కౌన్సిలింగ్ చేసి ఒప్పిం చారు.వారి అంగీకరం తెలిపిన తరువాత ముఠా మొత్తం తో చర్చించి అన్ని తానై రైతు సోదరులు సోమవారం స్థానిక వీరన్న స్వామి దేవాల యం లో అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. అందుకు అవస రమైన భోజనాలతో పాటు ఇతర ఖర్చులను సైతం రైతు సోదరులు భరించారు. అంతేకాదు... వివాహం కు గ్రామములోని గ్రామ పెద్దలు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, భాగం నరసింహారావు,మూడు శ్రీను పాల్గొని రైతు సోదరులను అభినందించారు.

# మహిళా కానిస్టేబుల్ కవితకు ప్రశంస



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక బోనకల్ పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న డి కవిత కు సోమవారం ఖమ్మం లోని పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలని లక్ష్యంతో వైరా సబ్ డివిజన్ టీం లో విధులు నిర్వర్తించి జనవరి నెలలో 45 మంది చిన్నారులను బాల కార్మికుల జీవనం నుండి విముక్తి కలిగించినందుకు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కవితను ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న మహిళా కానిస్టేబుల్ కవితను పొదిల వెంకన్న, సిబ్బంది అభినందించారు.

# ఖురాన్ ప్రాముఖ్యత - రంజాన్ విశిష్టత

**-అల్ హుదా నుండి ఆయత్ ప్రస్థానం**
**-లౌకిక అలౌకిక విద్య బోధనలు-సామాజిక సేవలు**
**-మహిళ సాధికారతకు ప్రతిక : డాక్టర్ ఆయేషా సుల్తానా**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖురాన్ మానవ జీవితానికి పరమ మార్గదర్శకం. అది కేవలం ఒక గ్రంథం మాత్రమే కాదు; హృదయాలను ప్రకాశింపజేసే దివ్య వెలుగు. అజ్ఞాన అంధకారంలో ఉన్న మానవునికి సత్య మార్గాన్ని చూపించే శాశ్వత సందేశం ఖురాన్. మన ఆలోచనలు, ప్రవర్తన, జీవన లక్ష్యాన్ని శుద్ధి చేసి, మనిషిని మనిషిగా నిలబెట్టే శక్తి ఖురాన్‌కే ఉంది.రంజాన్ – – ఖురాన్ అవతరించిన పవిత్ర మాసంరంజాన్ మాసం ఖురాన్‌తో విడదీయరాని సంబంధం కలిగిన మహిమాన్విత మాసం."రమజాన్ మాసంలోనే ఖురాన్ అవతరించబడింది" అనే వాక్యం ఈ మాసానికి ఉన్న విశిష్ట స్థితిని స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ మాసంలో ఖురాన్ చదవడం, వినడం, అధ్యయనం చేయడం, ఆచరించడం అపారమైన ప్రతిఫలాన్ని ఇస్తాయి. తరావీహ్ నమాజ్‌లో ఖురాన్ పారాయణం వినడం హృదయాలను కదిలించి, ఆత్మను శుద్ధి చేస్తుంది.ఖురాన్‌ను కేవలం చదవడమే కాకుండా, దాని భావాన్ని అర్థం చేసుకుని జీవనంలో అమలు చేయడమే అసలైన లక్ష్యం. అందుకే ఖురాన్ తర్జుమా, తఫ్సీర్, సులభమైన వివరణలు నేటి కాలంలో అత్యంత అవసరంగా మారాయి. కాగా... ఇదే... ఖురాన్ ప్రాముఖ్యత , రంజాన్ (మాసం) పర్వ దినోత్సవం విశిష్టత... గురించి స్పష్టం చేస్తూ , లౌకిక ఆ లౌకిక విద్య తో పాటు సామాజిక సేవలు అంద జేస్తున్నా.. డాక్టర్ ఆయేషా సుల్తానా,అల్ హుదా నుండి ఆయత్ స్థాపన ప్రస్తానం.ఖుర్‌ఆన్ బోధనలో అల్ హుదా నుండి ఆయత్ వరకు2014 సంవత్సరం నుండి "అల్ హుదా" పేరుతో మహిళలకు ధార్మిక విద్య, ఖురాన్ బోధనలు ఆఫ్‌లైన్ ద్వారా ప్రారంభమయ్యాయి. కరోనా కాలంలో ఈ బోధనలు ఆన్‌లైన్ రూపం దాల్చి మరింత విస్తరించాయి. ఆ సేవా ప్రయాణమే తరువాత ఆయత్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్గా రూపుదిద్దుకుంది.ఈ సంస్థ ద్వారా ఖుర్‌ఆన్ ఆధారిత ధార్మిక విద్యతో పాటు ఆంగ్ల భాష , వ్యక్తిత్వ వికాసం , జీవన నైపుణ్యాలు (స్కిల్స్) వంటి అంశాలు కూడా బోధించబడుతూ, మహిళలకు ఆత్మవిశ్వాసం, స్ఫూర్తి, జీవన దిశను అందిస్తున్నారు డా. ఆయేషా సుల్తానా..నిరంతర ఆన్‌లైన్ బోధనలు -- ఆయత్ అకాడమీ ప్రత్యేకత2022 సంవత్సరం నుండి ఇప్పటివరకు ప్రతిరోజూ ఉదయం 6 నుండి 7 గంటల వరకు, సాయంత్రం 7.30 నుండి 8.30 గంటల వరకు జూమ్ ద్వారా నిరంతరంగా ఖురాన్, హదీస్, ఫిఖ్ వంటి ధార్మిక బోధనలు ఉచితంగా అందించబడు తున్నాయి. ప్రతి క్లాస్‌కు సగటున 150 నుండి 200 మంది విద్యార్థులతో బ్యాచ్‌లు కొనసాగుతున్నాయి.గత నాలుగు సంవత్సరాలలో 40కు పైగా విభిన్న కోర్సులు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఆయత్ అకాడమీ ద్వారా ఇప్పటివరకు 3000కు పైగా మహిళలు విద్యార్థులుగా చేరి, ఒక బలమైనఆయత్ ఒక కుటుంబ వ్యవస్థగా రూపుదిద్దుకుంది. అంతేకాకుండా, ప్రతి నెలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను కూడా ఆయత్ సంస్థ నిర్వర్తిస్తోంది. రచనలు – పురస్కారాలు – సేవా ప్రయాణండా. ఆయేషా సుల్తానా అనేక ప్రముఖుల చేతుల మీదుగా పలు అవార్డులను అందుకున్నారు. ఆంగ్లం, తెలుగు భాషలలో అనేక రచనలు చేసి పాఠకుల మన్ననలు పొందారు.ఆరా మ్యాగజైన్ కు ఎడిటర్‌గా పనిచేసి, ప్రస్తుతం ఆ మ్యాగజైన్ ఎడిటోరియల్ బోర్డు సభ్యురాలిగా కొనసాగుతున్నారు .అలాగే రాడియన్స్ లో ఎడిటర్‌గా సేవలంది ంచారు.ఆవేర్ ట్రస్ట్ సభ్యురాలిగా, జేఐహెచ్ మార్కజ్ లో క్రియాశీ లకంగా పని చేస్తున్నారు.ఆమె రచనల్లో ఒక ప్రత్యేకమైన గుర్తింపు – శైలి ఉన్నాయి.అక్సే ఫుర్ఖాన్' రోమన్ ట్రాన్స్‌లిటరేషన్.ఉర్దూ రాని, కానీ ఆంగ్లం లేదా తెలుగు తెలిసిన వారికి ఖురాన్ భావాన్ని సులభంగా అర్థం చేసుకునేలా ఇది ఎంతో ఉపయుక్తంగా, అవసరమైన సాధనగా మారింది.2017 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఆంగ్లం, తెలుగు భాషల్లో 5000కు పైగా పుస్తకాలు పాఠకులకు చేరడం ఆమె ప్రతిభకు తార్కాణం. తరావీహ్ ఖురాన్ సారం -- సులభమైన భాషలోఈ పుస్తకానికి మరో విశిష్టత, అజీజియా మసీదు ఖతీబ్, సుపరిచిత ఇస్లామిక్ పండితుడు ఏజాజ్ ముహియుద్దీన్ వసీమ్ రచించిన తరావీహ్ నమాజ్‌లో ఖురాన్ సారం నిలుస్తుంది. ప్రతి రుకూ




యొక్క భావాన్ని అత్యంత సరళమైన భాషలో, సామాన్యులకు కూడా సులభంగా అర్థమయ్యేలా వివరించారు.ప్రత్యేకించి రమజాన్ మాసంలో ఈ పుస్తకం ప్రతి కుటుంబానికి, ప్రతి పాఠకుడికి ఆధ్యాత్మిక మార్గదర్శకంగా ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది.ఆయత్ పబ్లికేషన్స్ -- జ్ఞాన ప్రసారానికి వేదికఈ విలువైన గ్రంథం ఆయత్ పబ్లికేషన్స్ ద్వారా తెలుగు, ఆంగ్ల భాషల్లో ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఖురాన్‌ను అర్థం చేసుకుని జీవించాలనుకునే ప్రతి ఒక్కరికీ ఇది ఒక అమూల్యమైన కానుక.ఖురాన్‌తో బంధం బలపడితే జీవితం మారుతుంది.రంజాన్‌లో ఆ బంధం మరింత గాఢమవుతుంది. ఆ బంధాన్ని మహిళల హృదయాలకు, సమాజానికి చేరవేయడమే ఆయత్ ప్రయాణం. ఇదే డాక్టర్ అయేషా సుల్తానా ప్రస్తుత జీవన ప్రస్థానం.

# వికసిత్ భారత్ దిశగా చారిత్రాత్మక 2026-27 కేంద్ర బడ్జెట్

**-దేశాన్ని మూడో ఆర్థిక శక్తిగా నిలిపే దిశలో కీలక అడుగు : నున్నా రవికుమార్**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:-**



వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ దేశ భవిష్యత్ దిశను నిర్ణయించే చారిత్రాత్మక బడ్జెట్ అని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు నున్నా రవికుమార్ అన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2026న పార్లమెంటులో రూ.53.5 లక్షల కోట్లతో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని తెలిపారు. "సబ్కా సాత్ – సబ్కా వికాస్ – సబ్కా ప్రయాస్ – సబ్కా విశ్వాస్" అనే నినాదంతో రూపొందిన ఈ బడ్జెట్ దేశ ఆర్థిక ప్రగతిని నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి తీసుకెళ్లే శక్తిని కలిగి ఉందన్నారు.రక్షణ, వ్యవసాయం, మౌలిక వసతులు, విద్య వంటి కీలక రంగాలకు పెద్దపీట వేసిన ఈ బడ్జెట్ సామాన్య ప్రజలు, మధ్యతరగతి వర్గాలు, రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువస్తుందన్నారు. దేశ అభివృద్ధికి అవసరమైన సంస్కరణలతో ఈ బడ్జెట్ ఒక కొత్త యుగానికి నాంది పలికిందన్నారు.సామాన్యుడికి మేలు చేసే నిర్ణయాలు ఆదాయపు పన్ను విధానంలో సమూల మార్పులు తీసుకురావడం ద్వారా పన్ను చెల్లింపు ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నట్లు నున్నా రవికుమార్ వివరించారు. 2026 ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని అమలు చేయనున్నట్లు, సవరించిన ఐటి రిటర్న్ దాఖలు గడువును మార్చి 31 వరకు పెంచడం ద్వారా పన్ను చెల్లింపుదారులకు ఊరట కల్పించినట్లు తెలిపారు.విదేశీ ప్రయాణాలు, విదేశాల్లో విద్య, వైద్య చికిత్స కోసం వెళ్లే వారికి విదేశీ టూర్ ప్యాకేజీలపై పన్నును 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించడం మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తుందన్నారు. అభివృద్ధికి భారీ కేటాయింపులుమౌలిక వసతుల అభివృద్ధికి రూ.12.2 లక్షల కోట్ల కేటాయింపులు రవాణా, రక్షణ రంగాలను మరింత బలోపేతం చేస్తాయని చెప్పారు. రైతుల కోసం "భారత్–విస్తార్" అనే ఏఐ ఆధారిత వ్యవసాయ సలహా వేదికను తీసుకురావడం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందన్నారు. కొబ్బరి, జీడిపప్పు సాగుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు రైతుల ఆదాయాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో దేశవ్యాప్తంగా మూడు కొత్త ఆయుర్వేద ఎయిమ్స్ సంస్థల ఏర్పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నదన్నారు.

తెలం గాణకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యంతెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రాధాన్యం దక్కిందని నున్నా రవికుమార్ అన్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్–2, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆ ర్ఆర్) ప్రాజెక్టులకు కేంద్ర మద్దతు లభించడం రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందన్నారు. హైదరాబాద్ నగర మురుగునీటి వ్యవస్థ ఆధునీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో నగర జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. అలాగే హైదరాబాద్ కేంద్రంగా సెమీకండక్టర్ ప్రాజెక్టులు, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ల ఏర్పాటు రాష్ట్రానికి పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెంచుతాయన్నారు. విద్యారంగంలో హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు పట్ల కేంద్రం సానుకూలంగా స్పందించే అవకాశం ఉందని, ప్రతి జిల్లాలో ఒక బాలికల హాస్టల్ పథకం తెలంగాణ జిల్లాలన్నింటికీ వర్తించడం సామాజిక సమానత్వానికి నిదర్శనమన్నారు. 16వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రాలకు 41 శాతం పన్నుల వాటా కొనసాగడం తెలంగాణకు స్థిరమైన ఆదాయ వనరుగా నిలుస్తుందని తెలిపారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై కోఆర్డినేషన్ మీటింగ్



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:-**

మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు ఈరోజు కోఆర్డినేషన్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆలయ పునర్నిర్మాణ కర్త శ్రీ సాదు వీర ప్రతాపరెడ్డి హాజరై, మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల వైద్యాధికారి, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, శివ స్వాములు, భక్తులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు, పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి రోజున భద్రత, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లపై సమావేశంలో విస్తృతంగా చర్చించి, సంబంధిత శాఖలు పూర్తి స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలని నిర్ణయించారు.ఈ కోఆర్డినేషన్ మీటింగ్ అనంతరం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌ను శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు ఘనంగా ఆవిష్కరించారు.

# తొలిసారిగా 'సాతి భవాని' అమ్మవార్ల ప్రతిష్ఠాపన

-ఒకేదగ్గర పూజలందుకోనున్న బంజారా దేవతలు
-ఉత్తర, దక్షిణ భారతదేశాల్లో ఏడు రూపాల్లో పూజిస్తున్న బంజారాలు
-వేదిక కానున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
-ఈనెల 3వ తేదీ నుంచి ప్రారంభంకానున్న 'సాతి భవాని' మహాజాతర
- ఛత్రపతి శివాజీ విజయానికి దోహదపడిన ఖడ్గాన్ని అందించిన 'తుల్జ' భవాని

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-ప్రత్యేకమైన సంస్కృతి, భాష, ఆచారాలతో కూడిన బంజారా సమాజం తరతరాలుగా మంత్రాల్ భవానీ, కేంకాళి భవానీ, హింగ్లా భవానీ, మేరామ జగదాంబ భవానీ, తుల్జా భవానీ, జ్వాల్ప భవానీ, ద్వాలంగళ్ భవానీగా ప్రసిద్ధి చెందిన ఏడుగురు భవానీ దేవతలను పూజిస్తుంది. అక్క చెల్లెల్లు అయిన ఈ ఏడుగురు దేవతలను కలిపి 'సాతి భవాని'గా పిలుచుకుంటారు. వీరిలో పెద్ద భవాని అయిన తుల్జ భవాని యావత్ హిందూ సమాజంచే శక్తిపీఠంగా విరాజిల్లుతూ పూజలందుకుంటున్నారు. ఛత్రపతి శివాజి మహారాజ్ కాలంలో ఆయనకు తుల్జభవాని అమ్మవారు స్వయంగా ఖడ్గం అందించారని, ఆ ఖడ్గం ద్వారా ఛత్రపతి శివాజి అనేక యుద్ధాల్లో విజయం సాధించినట్లు ప్రతీతి. బంజారాలు పూజించుకునే దేవతలందరూ ప్రత్యేకమైన గుణాలను కలిగి ఉండి, ప్రత్యేకంగా పూజలు అందుకుంటారు. బంజారాల సంస్కృతి, సంప్రదాయాలలో అంతర్భాగంగా ఉన్న ఏడుగురు దేవతలను ఉత్తరభారతదేశంలోని గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో పూజిస్తూ ఆయా దేవతల కరుణాకటాక్షాలను పొందుతారు. ఆయా దేవతలు ప్రతీ బంజారా ఇంట్లో ఇలవేల్పుగా ఉంటారు. వివాహాలు, జననాలు, పండుగలు వంటి ముఖ్యమైన సందర్భాలలో ఆయా దేవతలకు జాగరణతో పూజలు, భజనలు చేసి భక్తిభావంతో కొలుచుకుంటారు. అమ్మవార్లకు నెయ్యితో తయారుచేసిన పంజూరి (పరమాన్నం)ను నైవేద్యంగా సమర్పిస్తారు. బంజారా సమాజం పూజించే ఏడుగురు భవానీ దేవతలు ప్రత్యేకమైన గుణాలను కలిగి ఉండి, సంపద, బలం, ఆరోగ్యం, సంతానం, జ్ఞానం, ఆరోగ్యం, పవిత్రత వంటి నిర్దిష్ట ప్రయోజనాల కోసం పూజించబడతారు.

**ఏడుగురు భవానీ దేవతల గురించి...**

**తుల్జా భవానీ:** ఏడుగురు సాతి భవానిలలో తుల్జా భవాని అమ్మవారు పెద్ద. జ్ఞానం, వివేకానికి దేవతగా ఉన్న తుల్జా భవాని మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ప్రధానంగా పూజించబడుతుంది. మహారాష్ట్రలోని తుల్జాపూర్‌లో 'తుల్జా భవాని' అమ్మవారి ఆలయం శక్తిపీఠంగా విరాజిల్లుతోంది. 'తుల్జా' అనే పదానికి 'సమతుల్యతను అందించే వ్యక్తి' అని అర్థం. ఆమె ఒక చేతిలో పుస్తకం, మరొక చేతిలో తామర పుష్పం పట్టుకుని, జ్ఞానం పవిత్రతకు చిహ్నంగా నిలుస్తుంది.

**-కేంకాళి భవానీ:** గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో ప్రధానంగా పూజించబడుతుంది. ఆమె బలం, రక్షణకు దేవతగా ప్రతీతి. 'కేంకాళి' అనే పదానికి భయంకరమైన, శక్తివంతమైన వ్యక్తి అని అర్థం. ఆమె త్రిశూలం, మానవ తలను పట్టుకుని జీవితం, మరణంపై శక్తికి చిహ్నంగా పూజలందుకుంటుంది.

**-హింగ్లా భవానీ:** గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాలలో ప్రధానంగా పూజించబడుతుంది. ఆమె ఆరోగ్యం, పవిత్రతకు దేవత. 'హింగ్లా' అనే పదం పాకిస్తాన్‌లోని బలోచిస్తాన్‌లో ఉన్న ఒక పవిత్ర స్థలాన్ని సూచిస్తుంది. ఇక్కడ ఆమెకు అంకితం చేయబడిన ఒక దేవాలయం ఉంది. ఆమె నాలుగు చేతులలో త్రిశూలం, కత్తి, తామర పుష్పం, బోల్ ఆఫ్ హల్ది (పసుపు) పట్టుకుని ఉంటుంది.

**-మేరామ జగదాంబ భవానీ:** తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ప్రధానంగా పూజించబడుతుంది. ఆమె సంతానం, ప్రసవానికి దేవత. మరియమ్మ భవాని ఒక చేతిలో బిడ్డను, మరో చేతిలో త్రిశూలం పట్టుకుని, జీవితం, మరణంకు చిహ్నంగా పూజించబడుతుంది.

-మంత్రాళ్ భవానీ: మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో ప్రధానంగా పూజించబడుతుంది.




ఆమె సంపద, కోర్కెలను నెరవేరుస్తుందని భక్తుల నమ్మకం. 'మంత్రాళ్' అనే పదానికి కోరికలను నెరవేర్చే వ్యక్తి అని అర్థం. మంత్రాళి భవాని కలశం, కొండపోచును పట్టుకుని ఉండగా, సమృద్ధి, సంతానానికి చిహ్నంగా పేర్కొంటారు.

**-జ్వాల్ప భవానీ:** జ్వాల్ప భవాని ఉత్తరప్రదేశ్‌లోని సోన్‌భద్ర జిల్లాలోని శక్తినగర్ పట్టణంలో ఉంది. ఇది జ్వాల్ప భవాని యొక్క పురాతన అష్టగృహ ఆలయం. భారతదేశంలోని 51 శక్తిపీఠాలలో ఒకటి. ఇక్కడే పార్వతి నాలుకను పూజిస్తారు. ప్రధాన దేవత విగ్రహం గర్భగుడి శానిటోరియంలో (ఆలయం కేంద్ర స్థలం) ఉంది. ఆలయంలోని నల్ల రాతి విగ్రహం ప్రధాన విగ్రహం చుట్టూ ఇతర దేవతలతో ప్రతిష్ఠించబడింది. శివుడు సతిని మోసుకెళ్లి దుఃఖంతో ఆర్యావర్తం గుండా తిరుగుతున్నప్పుడు ఆమె ముందు నాలుక పడిపోవడం వల్ల ఈ జ్వాల్ప భవాని ఆలయం శక్తి ఉనికితో ఆశీర్వదించబడిందని నమ్ముతారు. సందర్శకులు తమ కోరికలు నెరవేరిన తర్వాత బంగారం/వెండి నాలుకలను కానుకగా అందిస్తారు.

**-ద్వాలంగల్ భవానీ:** పవిత్రత, శుద్ధికి దేవతగా ఉన్న ద్వాలంగళ్ భవాని గుజరాత్ రాష్ట్రంలో ప్రధానంగా పూజించబడుతుంది. 'ద్వాలంగల్' అనే పదానికి 'తెల్లని కోటలో నివసించే వ్యక్తి' అని అర్థం. ఆమె తరచుగా తెల్లని వస్త్రాలు ధరించి, ఒక తెల్లని గొడుగు పట్టుకుని ఉంటుంది.

**- దేశంలోనే తొలిసారిగా...**

భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా ఉత్తర, దక్షిణ భారతదేశాల్లో పూజలందుకుంటున్న బంజారాల ఆరాధ్య దైవాలు అయిన ఏడుగురు అక్క చెల్లెల్లను ఒక్కచోట ప్రతిష్ఠించి పూజలు నిర్వహించనున్నారు. అందుకు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వేదిక కానుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్‌ల ఆధ్వర్యంలో ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. బంజారా జనాభా అధికంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారాలంతా ఏకమై ఈ యొక్క 'సాతి భవాని' అమ్మవార్ల మహాజాతర నిర్వహణకు శ్రమిస్తున్నారు. మాఘమాసంలో నిర్వహించే ఈ జాతరను జిల్లా కేంద్రమైన లక్ష్మీదేవిపల్లి మండలంలో ఈనెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని బంజారాల సాధుసంత్ (పూజారులు)లు అయిన సేవల్ శ్రీ గణేష్ మహరాజ్, రాములు, శంకర్, సురేష్, రమేష్, బాలు, చందు, ద్రసు, బదియా, కబీర్‌దాస్, బిచ్యా, సీతారామ్, నాగేష్, రామ్‌దాస్, సత్రు సాధులు సాతి భవాని అమ్మవార్లను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించనున్నారు. ఈ మహాజాతరకు జేఏసీ గౌరవ అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్, బానోత్ రాములు నాయక్, అజ్మీరా శంకర్, ప్రధాన కార్యదర్శులు ధరావత్ కాన్షిరామ్, కేశవ్, బానోత్ బాలు నాయక్, మూడ్ జయరాం, ధరావత్ బాలాజి, ట్రెజరర్లు బానోత్ రమేష్, బానోత్ రవికుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య రాంబాబు, మాజీ కౌన్సిలర్ బానోత్ గోబ్రియా నాయక్, కో--కన్వీనర్లు మాళోత్ శివ, బానోత్ మోహన్, లావుడ్య సత్యనారాయణ, లావుడ్య హన్మంతు, జాటోత్ భరత్, గుగులోత్ చందర్, బాలకృష్ణ, బాబులాల్, ఇస్లావత్ రాందాస్, నూనావత్ రవి, గుగులోత్ భద్రు, మురళీకృష్ణ, మాళోత్ అశోక్‌బాబు, కృష్ణ, మహిళా విభాగం నుండి బట్టు మంజుల, భూక్య రుక్మిణి, మాళోత్ గంసి, రుక్మిణి బాయి తదితరులు మహాజాతర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి

-రాష్ట్రాల హక్కులను లాక్కునే ఐ చర్యలు బడ్జెట్లో పెట్టిన బిజెపి...
-కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి..
- భద్రాచలం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం...




భద్రాచలంఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)- 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశ కలిగిస్తున్నాయని, జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ అన్నారు.దేశ భవిష్యత్తును నిర్మించే విద్యారంగాన్ని ప్రాధాన్యంగా చూడాల్సిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం విద్యను పూర్తిగా పక్కన పెట్టింది. ఈ బడ్జెట్లో మొత్తం విద్యారంగానికి కేటాయించిన మొత్తం రూ.1,39,289 కోట్లు మాత్రమే, ఇది మొత్తం కేంద్ర బడ్జెట్లో సుమారు 2.6 శాతం మాత్రమే. జీడీపీలో విద్యకు 6 శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి ఇది చాలా దూరంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు కేటాయించిన మొత్తం రూ.83,562 కోట్లు మాత్రమే. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాల లేమి కొనసాగుతున్నప్పటికీ, నిధుల పెంపు జరగలేదు. మరోవైపు దేశవ్యాప్తంగా వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే విధానం అమలవుతుండటం అత్యంత ఆందోళనకరం. గ్రామీణ ప్రాంతాలు, పేద కుటుంబాల పిల్లలకు దగ్గరలోని పాఠశాలలు లేకుండా చేస్తున్న ఈ విధానం విద్యను హక్కు నుండి దూరం చేసే ప్రయత్నంగా మారుతోంది. ఈ బడ్జెట్లో పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచకపోవటం వలన ఇంకా వెనుక బడే అవకాశం ఉంది.

**-ఉన్నత విద్యకు కేటాయింపు విశ్వవిద్యాలయాల బలహీనత:**

ఉన్నత విద్య కోసం కేటాయించిన మొత్తం రూ.55,727 కోట్లు మాత్రమే. విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, పరిశోధనా సంస్థల అభివృద్ధికి ఇది పూర్తిగా సరిపోదు. ఫీజుల పెంపు, స్కాలర్షిప్ల తగ్గింపు వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్న పరిస్థితి ఏర్పడుతోంది. తద్వారా నూతనంగా ఏర్పాటు చేసస్తామన్న యూనివర్సిటీల ఏర్పాటు ఈ నిధులు సరిపోవు.

**-సాంకేతిక విద్యకు కేటాయింపు - ఉపాధి అవకాశాలకు విరుద్ధం**

ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐలు, ఐఐటీలు, ఎనఐటీలకు సంబంధించిన సాంకేతిక విద్యా రంగానికి కేటాయింపులు సుమారు రూ.23,000 కోట్లకు పరిమితమయ్యాయి. నిరుద్యోగ సమస్య పెరుగుతున్న సమయంలో యువతకు నైపుణ్యాలు కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తోంది. మహిళా విద్యను పెంచటానికి నూతనంగా జిల్లాకు ఒక బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు కానీ దానికి అనుగుణంగా నిధులు కేటాయింపులు చేయలేదు. నూతన విద్యా విధానం (ఎనఈపి-2020) అమలు చేస్తామని చెప్పే కేంద్ర ప్రభుత్వం, దానికి అవసరమైన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఒకవైపు విద్యాభివృద్ధి అంటూనే, మరోవైపు పాఠశాలల మూసివేత, నిధుల కోత ద్వారా ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తోంది. కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగానికి కేటాయింపులను పెంచి, ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం నిలిపివేసి, విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యా సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. దేశ అభివృద్ధికి మూలాధారం విద్యనే అన్న సత్యాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి. ఈ కార్యక్రమంలో పడగ ఇందు, తుర్రం రాణి, కోసం సుమలత, మడకం రమ, బన్నీ సురేష్, కుమార్, నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పెరాలసిస్‌తో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

-చేతన మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్ ఆర్థిక సహాయం



భద్రాచలం, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణానికి చెందిన రవీందర్ అనే వ్యక్తి పెరాలసిస్‌తో బాధపడుతూ ఉపాధి కోల్పోయి కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు.ఇద్దరు కుమార్తెలకు తండ్రి అయిన రవీందర్ అనారోగ్య కారణంగా పని చేయలేని పరిస్థితిలో ఉండటంతో కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చులు భారం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న భద్రాచలం పట్టణంలోని చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్‌ను రవీందర్ కుటుంబ సభ్యులు ఆశ్రయించగా, ఆయన వెంటనే స్పందించి చికిత్స కోసం నగదు సహాయం అందించారు. అదనంగా కుటుంబ ఆహార అవసరాల కోసం 50 కిలోల బియ్యం, పిల్లల విద్యకు ఆటంకం కలగకుండా నోట్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా రంజిత్ నాయక్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి వీలైనంత మేర మానవతా కోణంలో సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు చేయూత అందిస్తే వారికి కొత్త ఆశ కలుగుతుందని పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి రవీందర్ కు సహాయం చేయగలరని అన్నారు.

# మూడు జాతీయ సెమినార్లకు బ్రోచర్ విడుదల

**- జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), పాల్వంచలో నిర్వహించనున్న మూడు జాతీయ స్థాయి సెమినార్లకు సంబంధించిన బ్రోచర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా అధికారికంగా ఆవిష్కరించి, ఈ సెమినార్ కార్యక్రమాలకు హాజరుకావాలని కళాశాల బృందం ఆహ్వానం పలికింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి సెమినార్లు విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు జ్ఞాన మార్పిడి, పరిశోధనా దృక్పథం విస్తరణకు దోహదపడతాయని పేర్కొంటూ, కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా కళాశాల ప్రతినిధులు కేటీపీఎస్ 5-6 స్టేజ్ చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు ని కూడా కలసి, కళాశాలలో నిర్వహించనున్న జాతీయ స్థాయి సెమినార్లకు హాజరుకావాలని ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన కూడా ఈ అకాడమిక్ కార్యక్రమాల నిర్వహణను అభినందిస్తూ, విద్యార్థులకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ , కామర్స్ జాతీయ సెమినార్ కన్వీనర్ పారెల్లి శ్రీనివాస్ మ్యాథమెటిక్స్ జాతీయ సెమినార్ కన్వీనర్ పొట్లపు శ్రీనివాసరావు అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్ డి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం మాట్లాడుతూ వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి అకాడమిషియన్లు, పరిశోధకులు మరియు విద్యార్థులు ఈ మూడు జాతీయ స్థాయి సెమినార్లలో పాల్గొని కార్యక్రమాలను ఘన విజయంగా నిలపాలని హృదయపూర్వకంగా ఆహ్వానం పలికింది. చివరగా, బ్రోచర్ ఆవిష్కరణకు సహకరించిన జిల్లా కలెక్టర్, చీఫ్ ఇంజనీర్లకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది.




# మైనారిటీలకు 10 శాతం పదవులు కేటాయించాలి..

-మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11 న జరుగనున్న 116 మున్సిపాలిటీ, 7 కార్పొరేషన్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన స్థానాల్లో మైనారిటీ వర్గాలవారికి 10 శాతం చైర్మన్, చైర్ పర్సన్ మరియు మేయర్ పదవులలో ఎన్నుకునేందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందించాలని మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లను కోరారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మైనారిటీ వర్గాలు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు మైనారిటీలకు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దపీట వేశాయని గుర్తు చేసారు. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా మైనారిటీలు రాజకీయంగా ఎదిగేందుకు తగుసహకారం అందించాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్తున్నట్టు ఎండీ. యాకూబ్ పాషా తెలిపారు.

# ఈనెల 5న చలో సూర్యాపేట్



పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)-తెలంగాణ రాష్ట్రంలో మహా అధిక (మాదిగ) కులస్థులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టడానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే చలో సూర్యపేట్ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. కర్ల రాజేష్ మృతికి కారణమైన పోలీస్ అధికారుల పైన అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి అని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని కృష్ణమాదిగ కోరారు.పోలీసుల ప్రతిష్టను దెబ్బతీసిన కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసును పరిశీలన చేసి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. సూర్యాపేటలోఈనెల 1న పోలీసు లాకప్ లో.మృతి చెందిన కర్ల రాజేష్ మృతికి కారుకులైన పోలీస్ అధికారుల పైన , కొందరు ప్రభుత్వ ఉద్యోగుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. సూర్యాపేటలో జరిగిన మహాజన విద్యార్థుల మానవహార సభలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ పోలీసు లాకప్ లో మాదిగ కులస్తుడైన కర్ల రాజేష్ చనిపోయి సుమారు 70 రోజులు కావస్తున్న, నేటి వరకు దోషులైన పోలీస్ అధికారులు పైన ,ప్రభుత్వ ఉద్యోగుల పైన నేటి వరకు చర్యలు తీసుకోలేదని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమని ,మరీ ముఖ్యంగా దళిత వర్గాల పైన వివక్షతని మంద కృష్ణ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు.మరియమ్మ పోలీస్ లాకప్ లో చనిపోయినప్పుడు పోలీసు అధికారుల పైన చర్యలు తీసుకోవాలని చెప్పిన ఉత్తంకుమార్ రెడ్డి ,కర్ల రాజేష్ విషయంలో పోలీసులను ఎందుకు కాపాడుతున్నారని అన్నారు.ప్రజలైన, పోలీసులైన తప్పు చేసినప్పుడు శిక్షార్హులని ఈ సందర్భంగా అన్నారు.

సూర్య

మంగళవారం 03, ఫిబ్రవరి 2026

# జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

-పకడ్బందీగా నిర్వహణ

-జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు





కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్) - జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ పరీక్షా కేంద్రాలలో ప్రాక్టికల్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలలో ఉదయం సెషన్‌లో జనరల్ కోర్స్‌లో 974 మంది విద్యార్థులకు గాను 948 మంది హాజరుకాగా 26 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్స్‌లో 1,381 మందికి గాను 1,324 మంది పరీక్షలకు హాజరుకాగా 57 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,365 మందికి గాను 2,182 మంది హాజరై 83 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం సెషన్‌లో జనరల్ కోర్స్‌లో 703 మందికి గాను 685 మంది హాజరై 17 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్స్‌లో 1,362 మందికి గాను 1,296 మంది హాజరై 66 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,065 మందికి గాను 1,982 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 83 మంది గైహాజరయ్యారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల ప్రారంభ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు జిల్లాలోని మణుగూరు, ఎడులబయ్యారం, భద్రాచలం ప్రాంతాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న కళాశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ల్యాబ్ సదుపాయాలు, హాజరు నమోదు విధానం, ప్రశ్నపత్రాల గోప్యత, తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ విద్యామండలి మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కళాశాల యాజమాన్యాలకు, పరీక్షా సిబ్బందికి సూచనలు చేశారు. మిగిలిన రోజుల్లో కూడా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను ఇదే విధంగా శాంతియుతంగా, సమర్థవంతంగా నిర్వహిస్తామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

# ఆశావాహుల్లో అసంతృప్తి జ్వాలాలు

- యువతకు మొండిచేచూపుతున్న ప్రధాన పార్టీలు
- బిఆర్ఎస్, కాంగ్రెస్ కార్యాలయాల వద్ద ఆందోళనలు
- డబ్బు, పైరవీలకే ప్రాధాన్యతనిస్తున్న వైనం




కొత్తగూడెం సూర్య, (మేజర్ న్యూస్)- కొత్తగూడెం కార్పొరేషన్ కి తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో సీట్లు కేటాయించే విషయంలో రాజకీయ పార్టీలకు చెందిన ఆశవాహులు తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లకు కాను అభ్యర్థుల ఎంపిక విషయంలో ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యాలయాల్లో ఎన్నికల బరిలో దిగేందుకు రంగం సిద్ధం చేసుకున్న ఆశవాహులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం డబ్బు ప్రాధాన్యతగా చూపించడమే కాకుండా పైరవీలకు ఎక్కువ ప్రాధాన్యాతను ఇస్తున్నట్లు సర్వత్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్, సిపిఐ పొత్తు ఉంటుందని విస్తృత స్థాయిలో ప్రచారం జరిగినప్పటికీ ఆ రెండు పార్టీల మధ్య పొత్తు చిత్తయినట్లు విస్తృతస్థాయిలో ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ లో జరుగునున్న ఎన్నికలకు పరిశీలకు రాలుగా వచ్చిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్న సమయంలోనే పాల్గొని కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సమావేశమైనాక బయటికి వెళ్తున్న నేపథ్యంలో ఆమె కారుకు కాంగ్రెస్ శ్రేణులు అడ్డం తిరిగి కొంతసేపు ఆందోళన నిర్వహించారు. అప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి చేరిన ఒక నాయకుడికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలోనే ఈ ఆందోళన కార్యక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. కాగా కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకుల మధ్య సఖ్యత లేకపోవడం మే ఇందుకు కారణం అని తెలుస్తోంది. కొత్తగూడెం కార్పొరేషన్ జరుగును ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్,సీపీఐ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు ఇప్పటికే విశిష్టత ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోని ఆశావాహులు తనకే బీఫామ్ వస్తుందని తాను గెలుపు ఖాయమంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ సిపిఐ పార్టీల మధ్య పొత్తు చిత్తుగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు ఆశావాహులు ఆరాటపడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో నాయకులు మధ్య అంతర్గత విభేదాలు కారణంగా అభ్యర్థులు ఎంపికపై కూడా కొలిక్కి రాకుండా పోతుందన్న వాదన కూడా వినిపిస్తోంది. ఆ పార్టీ అబ్జర్వర్ గా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రన్ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం వర్గం నియమించింది. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఆలోచన విధానాలను పక్కనపెట్టి కనిపించిన ప్రతి ఒక్కరికి నువ్వే పోటీ చెయ్ అంటూ... హామీలు గుప్పిస్తున్నారని తెలుస్తోంది. దీనివల్ల ఆ పార్టీ తరపున ఎన్నికల బర్రిలో దిగేందుకు ఆసక్తి చూపుతున్న అభ్యర్థుల్లో నిరాశ, నిశ్రృహాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల కార్యాలయాలు వద్ద ఆశావాకులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయా పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఏది ఏమైనా సిపిఐతో పొత్తును కాంగ్రెస్ నాయకులే గండి కొట్టారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. దీని కారణంగానే ఆ రెండు పార్టీల మధ్య ఎన్నికల బర్రిలో దిగనున్న అభ్యర్థులు తమదే గెలుపొంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తూ నాయకులు దృష్టికి తీసుకెళుతున్నారు. కాంగ్రెస్ సిపిఐ పార్టీల మధ్య పొత్తు లేకపోవడంతో కొత్తగూడెం కార్పొరేషన్ లో ఎన్నికలు రసపట్టుగా మారే అవకాశాలు కల్పిస్తున్నాయి.

# ఇల్లందు పురపాలక బరిలో 18 మంది బిజెపి అభ్యర్థులు

ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) - ఈనెల 11న జరగనున్న ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 18 మంది బిజెపి అభ్యర్థులు బరిలో ఉన్నట్లు అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ తెలిపారు. స్థానిక బిజెపి మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో 18 మంది బీజేపీ అభ్యర్థులకు బి ఫారం లు అందజేయడం జరిగిందనీ ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా సంస్థాగత ఇంచార్జ్ డా: విజయ చంద్రారెడ్డి, ఇల్లందు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ వక్కలంక సుబ్రహ్మణ్యం ,జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్య వర్గ సభ్యులు మావునూరి మాధవ్, జిల్లా ఓబీసీ నాయకులు శాసనాల రామయ్య, నియోజకవర్గ కన్వీనర్ గోపి కృష్ణ,రాష్ట్ర గిరిజన మోర్చ నాయకులు భుక్య శ్రీను,జిల్లా అధికార ప్రతినిధి, ఇల్లందు మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ దోమల మహేశ్వర్, కో కన్వీనర్లు సేనాపతి మురళీ కృష్ణ, రేవల్ల సందీప్ లు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ల అభివృద్ధికి మొండిచేయి

-కేంద్ర బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా విస్మరించారు...

- సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి ఆర్ యు సి సి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి



కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)- కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణ ప్రాంత రైల్వేల అభివృద్ధికి మొండి చేయి చూపారని, సామాన్యులను పూర్తిగా విస్మరించారని, సంపన్న వర్గాలకు ఊతమిచ్చేలా కేటాయింపులు ఉన్నాయని, ఉద్యోగ ఉపాధి కల్పన రంగాలను మరియు విద్యా వైద్య రంగాలను పక్కన పెట్టారని, వ్యవసాయ రంగాన్ని కూడా నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గతంలో ప్రకటించిన రైల్వే లైన్లు పూర్తి చేసేందుకు భారీగా నిధులు ఇస్తామని బడ్జెట్లో ప్రకటించినప్పటికీ... ఏ లైనుకు ఎంత మొత్తం నిధులు ఇస్తారో కూడా చెప్పలేదని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలకమైన మల్కనగిరి భద్రాచలం, మణుగూరు టు రామగుండం కొవ్వూరు టు భద్రాచలం కిరణ్ డోల్ టు కొత్తగూడెం లైన్లను ఏళ్ల క్రితం ప్రకటించిన ఇప్పటికి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. డోర్నకల్ టు భద్రాచలం రోడ్డు డబ్లింగ్ పైన కూడా స్పష్టత ఇవ్వలేదని కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ కు కూడా ప్రస్తావనలేదని, ఈ బడ్జెట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటుగా తెలంగాణ ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చిందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రైల్వే లైన్ల అభివృద్ధికి నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# నేటి నుండి సాతిభవాని జాతర

- బంజారా సంఘాల జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-మండలపరిధిలోని కొత్తగూడెం ఇల్లందు క్రాస్ రోడ్ పరిధిలోని బాపోజితండా గ్రామపంచాయతీ సమీపంలో గల జగదాంబ మేరమయాడి, సేవాలాల్ మహారాజ్ ఆలయంలో మంగళవారం నుండి ఈ నెల 9 వ తేది వరకు సాతిభవాని జాతర నిర్వహించడం జరుగుతుందని బంజారా సంఘాల జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో కమిటీ వారు మాట్లాడుతూ మంగళవారం నుండి జరగనున్న జాతరకు బంజారా సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్, గణేష్ మహారాజ్, శంకర్ సాదు, సురేష్ సాదు, ప్రధాన కార్యదర్శులు ధరావత్ కాన్సిరాం, గూగుల్ కేశవ నాయక్, బానోత్ మోహన్ నాయక్, మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పోడు భూములకు పట్టాలు దక్కాయంటే బచ్చల లక్ష్మయ్య పోరాట ఫలితమే

-లక్ష్మయ్య సేవలను కొనియాడిన ప్రజా,కుల సంఘాల నాయకులు
-లక్ష్మయ్య చిత్రపటానికి రాజకీయ పార్టీల నాయకులు, పాత్రికేయుల నివాళి





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) – గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకుడు బచ్చల లక్ష్మయ్య ఇటీవల అనారోగ్య సమస్యలతో కన్నుమూసారు. సోమవారం నల్లబండబోడు గ్రామంలో ఆయన దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు కొమరం భీమ్ ఫౌండేషన్ బృందం పాల్గొని లక్ష్మయ్య చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు 100 కేజీల బియ్యం, రూ 3 వేలను అందచేసారు. ఈ సందర్భంగా పలు ప్రజా,ఆదివాసీ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన ప్రజల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని జరిగిన పోరాటాలకు బచ్చల లక్ష్మయ్య కార్యాచరణ రూపొందించారని,ఆయన చేసిన పోరాట ఫలితమే నేడు ఈ ప్రాంత గిరిజనుల ఆదివాసీల పోడు భూములకు పట్టాలు దక్కాయని పేర్కొన్నారు. గ్రామీణ పేదల అభ్యున్నతికి మచ్చల లక్ష్మయ్య ఎనలేని కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొడె శ్రీరామ్,కాలం నరసింహారావు,పూనం హనుమంతరావు, పూనం సూరయ్య, మడి రవి, మలకం వీరభద్రం, ఇరుప రామారావు,తాటి అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్, కాంగ్రెస్ నాయకులు తాటి అరుణ్ ఉసికల వెంకటేశ్వర్లు, మలకం వీరభద్రం,సిద్ధబోయిన రామ్మూర్తి, పుల్లయ్య, హరిలాల్, సిద్ధబోయిన మోహన్, వివిధ పత్రికల పాత్రికేయులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ చైన్మెన్,సర్వే మజ్దూర్ పోస్టుల భర్తీ నిమిత్తం వ్రాత పరీక్ష ప్రాక్టికల్ పరీక్ష




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి
కొత్తగూడెం ఏరియాలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ చైన్ మాన్, సర్వే మజ్దూర్ పోస్టుల భర్తీ కోసం సోమవారం రాత పరీక్షతోపాటు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. కాగా '04" అసిస్టెంట్ చైన్మెన్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం సర్వే మద్దూర్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 10 పదిమంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగ అందులో తొమ్మిది 09 మంది ప్రాక్టికల్ టెస్ట్ కు హాజరైనారు. "10" సర్వే మజ్దూర్ పోస్టుల ఇంటర్నల్ భర్తీ కోసం జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానించగా 96 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వారిలో ఈరోజు 82 మంది వ్రాత పరీక్షకు హాజరుకావడమైనది. ఈ పరీక్ష నిర్వహణ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం ఇన్చార్జి ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఆధ్వర్యంలో ఏరియా సర్వే ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన, జివిటిసి మేనేజర్ జి లక్ష్మణ్ సహకారంతో జివిటిసి, రుద్రంపూర్ నందు నిర్వహించుకోవడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం వెంకటేశ్వర్లు హాజరై ఈ వ్రాత పరీక్ష ఏర్పాటుచేసిన ఏ, బి సి సెట్ల వారీగా ఉన్న ఎగ్జామ్ పేపర్ ను ఎగ్జామ్ రాయడానికి వచ్చిన ఉద్యోగుల సమక్షంలో ఓపెన్ చేసి వారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే మజ్దూర్ పోస్టుల భర్తీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఉద్యోగులు ఎటువంటి ప్రలాభాలకు పోకుండా వారికిచ్చిన ఎగ్జామ్ పేపర్ ను కాపీ కొట్టకుండా రాయాలని అన్నారు. అలాగే ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన సర్వే మజ్దూర్ ఉద్యోగులకు కూడా అసిస్టెంట్ చైర్మన్ పోస్టుకు సర్వే మజ్దూర్ గా విధులు సక్రమంగా నిర్వహిస్తూ, సర్వే కొలతలపై తగిన ప్రావీణ్యం, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పరీక్ష పూర్తి పారదర్శకంగా నిర్వహించినందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఈ పరీక్ష నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు తో పాటు ఎజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ఏరియా సర్వే ఆఫీసర్ డి. వెంకటేశ్వర్లు, డివైపిఎం జి. హరీష్, జి.వి.టి.సి మేనేజర్ జి.లక్ష్మణ్, జి.వి.టి.సి కార్యాలయ అధికారి కే. చంద్రశేఖర్, సర్వే విభాగం అధికారులు సుబ్రహ్మణ్యం, ఓం ప్రకాష్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, జివిటిసి కార్యాలయ సిబ్బంది, రాత పరీక్ష, ప్రాక్టికల్ టెస్ట్ రాయడానికి వచ్చిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సంగం వెంకట్ పుల్లయ్యా

-శుభాకాంక్షలు తెలిపిన టీజీవో నేతలు



కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్)-నూతనంగా కొత్తగూడెం డివిజనల్ పోలీస్ సూపరింటెండెంట్ (డీఎస్పీ)గా బాధ్యతలు స్వీకరించిన ఎల్. ఆదినారాయణని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీఓ) జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య మర్యాద పూర్వకంగా కలిసి, మొక్కను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఓ కార్యవర్గ సభ్యులు బండి వెంకటేశ్వర్లు, మూర్తి, మహిళా కన్వీనర్ ఎం. రాణి, లక్ష్మణ్ రావు, రాజు, మాజీ టీజీఓ నాయకురాలు కనక దుర్గ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ డీఎస్పీ ఆదినారాయణ పర్యవేక్షణలో కొత్తగూడెం సబ్ డివిజనల్ పరిధి ప్రశాంతంగా ఉండాలని, నేరాలు సమర్థవంతంగా అదుపులోకి రావాలని ఆకాంక్షించారు. దీనికి స్పందించిన డీఎస్పీ ఎల్. ఆదినారాయణ, తమను అభిమానంతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీజీఓ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.

# జిల్లా జడ్జి ని కలిసిన సీనియర్ న్యాయవాది మురళి మోహన్

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా జడ్జి మండవ వెంకటేశ్వరరావుని కూకట్పల్లి జిల్లా న్యాయస్థానంలో దమ్మపేట సీనియర్ న్యాయవాది గొంది మురళి మోహన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది మురళీమోహన్ జిల్లా జడ్జిని పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షేక్ దర్గావలి, గోళ్ల భవాని కృష్ణ యాదవ్ లు పాల్గొన్నారు.

